www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 78 ఆదివారం, ఆగస్టు 02, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad







### భోగాపురం ఎయిర్ పోర్టు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి

# కొత్త రన్‌వే

- స్వర్ణాంధ్ర విజన్-2047 సాకారానికి కీలకమైన రోజు
- నూతన ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయి
- చంద్రబాబు విజన్‌తో ఏపి అభివృద్ధిలో పరుగెడుతోంది
- 12 ఏళ్లలో దేశంలో కొత్తగా 166 విమానాశ్రయాలు నిర్మించాం
- విమానం ఎక్కాలన్న పేదల కల సాకారం చేస్తున్నాం
- భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రారంభించిన మోడీ
- పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోడీ శ్రీకారం







**విజయనగరం,ఆగస్టు 1 :** స్వర్ణాంధ్ర విజన్-2047 సాకారానికి నేడు కీలకమైన రోజు అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రూ.18 వేల కోట్లతో శనివారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయని ఆయన చెప్పుకొచ్చారు. భోగాపురం అంతర్జాతీయ విమానా శ్రయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో మోదీ మాట్లాడుతూ.. 'ఈ నూతన ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయ న్నారు. కొత్త ప్రాజెక్టులు ఎయిర్, రోడ్ కనెక్టివిటీని పెంపొందిస్తాయి. సింహాచలం అప్పన్న, పైడితల్లి అమ్మవారికి ప్రణామాలు చేస్తున్నా.

మిగతా2లో...

### నల్ల చెరువు పునరుజ్జీవంలో

# హైడ్రా అహర్నిశలు కృషి

### అత్యుత్తమ పనితీరును ప్రదర్శిస్తోన్న రాష్ట్రం..సీఎం రేవంత్‌రెడ్డి ట్వీట్



**హైదరాబాద్,ఆగస్టు 1 :** ఉప్పల్ నల్ల చెరువు పునరుజ్జీవానికి హైడ్రా అహర్నిశలు శ్రమించిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా హైడ్రా అధికారులకు, సిబ్బందికి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈమేరకు శనివారం ట్వీట్ చేశారు. చెరువుల పునరుజ్జీవంతో రూపురేఖలు మారుతున్న హైదరాబాద్‌ను చూడటం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. క్యూర్ పరిధిని క్యూర్ చేసుకుంటూ... మన చెరువులకు జీవం పోస్తూ... జీవంతో నిండిన భవిష్యత్తును భావి తరాలకు హైడ్రా అంకితం చేస్తోందని తెలిపారు. చెరువులను పరిరక్షించడం అంటే కేవలం నీటి వనరులను కాపాడటం మాత్రమే కాదనీ, భావి తరాల భవిష్యత్తును భద్రపరచడం కూడా అని పేర్కొన్నారు. ప్రతి చెరువును కాపాడుతూ... ప్రజల ఆస్తిని సంరక్షిస్తూ ముందుకు సాగుతామని ఆయన భరోసా ఇచ్చారు. కొత్త శిఖరాలను అధిరోహిస్తున్న తెలంగాణరాష్ట్రంలో తమ పార్టీ

మిగతా2లో...

## గోదావరి జలాలపై తెలంగాణకు నష్టం

- నీళ్లు మళ్లించే ఏపి కుట్రలు వేగమయ్యాయి
- టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆరోపణ



2లో

# సోషల్ మీడియాతో పాత్ర మరువలేనిది

### వాట్సాప్ అంకుల్స్ వర్సెస్ ఇన్‌స్టాగ్రామ్ పిల్లలకు మధ్య పోరాటం..

### బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



**హైదరాబాద్,ఆగస్టు 1 :** యువతరం కొత్త తరహాలో దిల్లీలో కదం తొక్కిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ప్రధాని మోదీ ఎవరితో పెట్టుకోవద్దో వారితోనే పెట్టుకున్నారని చెప్పారు. వాట్సాప్ అంకుల్స్.. ఇన్‌స్టా పిల్లల్లో ఎవరు గెలిచారో చూశాం. అర్ధరాత్రి ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో పోస్టు చేశారు. సోషల్ మీడియా లేకపోతే జవాబుదారీతనం వచ్చేది కాదు. వచ్చే ఎన్నికల్లో 50 శాతంపైగా జెన్‌జీలు ఓట్లు వేయబోతున్నారు. 18 నుంచి 24 ఏళ్ల మధ్య పిల్లలు పేపర్లు, టీవీలు

మిగతా2లో...



# ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

- అక్రమాల బట్టబయలుకు ఫాస్ట్‌ట్రాక్ విచారణ
- కేంద్రం నిధులు ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,ఆగస్టు 1 :** ధరణి అక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ధరణి నుంచి భూభారతి వరకు లావాదేవీలపై విచారణ జరుపుతున్నట్లు

మిగతా2లో...

### ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ తెలంగాణ

# రాష్ట్రానికే గర్వకారణం

- గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉత్తమ్ పర్యటన
- పూడికతీత పనులను అధ్యయనం చేస్తున్నట్లు వెల్లడి



**హైదరాబాద్,ఆగస్టు 1 :** తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ (ఎస్సారె-స్పీ) ప్రాజెక్టును సందర్శించి, గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ప్రాజెక్టుల పరిస్థితులను సమీక్షించారు. ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని, సుమారు 56 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులకు జీవనాడిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్ట్‌లో పూడిక వల్ల నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతుండడాన్ని గుర్తించి, ప్రాజెక్ట్ పూడికతీతకు సంబంధించి ప్రత్యేక

మిగతా2లో...

## భద్రాచలం వల్ల నిలకడగా గోదావరి

- 56 అడుగులకు చేరిన నీటిమట్టం
- భద్రాచలం చుట్టుపక్కల చేరిన వరదనీరు
- అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి తుమ్మల



2లో

### ఒక్కరోజులో రెండు లక్షలు దాటిన

# మీసేవ లావాదేవీలు

- తొలిసారి రికార్డు స్థాయిలో మీసేవ కార్యకలాపాలు
- దేశంలోనే నెంబర్ వన్‌గా మీసేవ ఆన్‌లైన్ ప్లాట్ ఫార్మ్
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్,ఆగస్టు 1 :** ప్రభుత్వ సేవలు, లావాదేవీలను ఆలనైన్ లో ఒకే వేదిక మీద అందిస్తోన్న మీసేవ మరొక రికార్డును నమోదు చేసింది. శుక్రవారం ఒక్క రోజే 2,20,172 లావాదేవీలు నమోదు అయ్యాయి. ఇలా ఒకే రోజు రికార్డు స్థాయిలో మీసేవ కార్యకలాపాలు జరిగాయని ఐటిశాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు వెల్లడించారు. మీసేవ డిజిటల్ ఎ÷-లాట్ ఫామ్ ను మరింతగా అభివృద్ధి చేయటం, సేవలను విస్తృత పరచటం, ఆమేరకు ప్రజల వాడకాన్ని ప్రోత్సహించటంలో ప్రజాప్రభుత్వం చొరవచూపిస్తోంది. దీంతో కొత్త రికార్డులు నమోదవుతున్నాయి. రాష్ట్ర పౌరులకు వేగంగా, పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలను అందించేందుకు

మిగతా2లో...




# రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చ

### విద్వేషపూరిత ప్రసంగాలపై అసెంబ్లీలో బిల్లు: పొన్నం

**హైదరాబాద్,ఆగస్టు 1 :** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్లో సెలక్ట్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. సెలక్ట్ కమిటీ చైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈ భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చించింది.

మిగతా2లో...

# భోగాపురం ఎయిర్ పోర్టు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వే

(మొదటి పేజీ తరువాయి)

13 వేల మంది గిరిజన మహిళల నృత్యం అద్భుతంగా ఉంది. అభివృద్ధితోపాటు థింసా నృత్యంలోనూ సరికొత్త చరిత్ర సృష్టించారు. ఇది చంద్రబాబు విజన్‌కు మరో సాక్ష్యం' అని పేర్కొన్నారు. విమానాశ్రయాన్ని ప్రారంభించి జాతికి అంకితం చేశారు. గిరిజన సంప్రదాయ నృత్యం థింసాను చూసి మధురానుభూతికి లోనయ్యా. అభివృద్ధిలో రికార్డులతో పాటు థింసా నృత్యం కూడా రికార్డు సృష్టించింది. ఒకేసారి 13వేల మంది గిరిజన మహిళల నృత్యం నిజంగా అద్భుతం. చంద్రబాబు విజన్‌కు హృదయపూర్వక అభినందనలు. భోగాపురం ఎయిర్ పోర్టు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వేగా పనిచేస్తుంది. ఈ ఎయిర్‌పోర్టు.. ఆంధ్రా యువత ఉజ్వల భవిష్యత్తుకు కొత్త లాంచ్‌పాడ్‌లా పనిచేస్తుంది. గతంలో ఎక్కడ విమానాశ్రయం నిర్మించినా ఒక్క కుటుంబం పేర్లే ఉండేవి. అయోధ్యలో ఎయిర్‌పోర్టుకు వాల్మీకి పేరు, పంజాబ్‌లో సంత్ రవిదాస్ పేరు పెట్టాం. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాం. 2014కు ముందు మన దేశంలో 74 విమానాశ్రయాలే ఉండేవి. మేం వచ్చాక 12 ఏళ్లలో 166 విమానాశ్రయాలు వచ్చాయి. సామాన్యులకు కూడా విమాన ప్రయాణాన్ని చేరువ చేశాం. విమానం ఎక్కాలన్న పేద, మధ్యతరగతి కలలు సాకారం చేశాం. తమ ప్రాంతం నుంచే విమానం ఎక్కేలా కొత్త అనుభూతి తీసుకొస్తు?న్నాం. ఉడాన్ ద్వారా దేశ విమానయానరంగంలో పెనుమార్పులు వచ్చాయి.దేశంలో బ్లూ ఎకానమీ అభివృద్ధి చేస్తున్నాం. విశాఖపట్నం నుంచి కృష్ణపట్నం వరకు పాత పోర్టులు అభివృద్ధి చేస్తున్నాం. మూలపేట,



రామాయపట్నంలో కొత్త పోర్టులు నిర్మిస్తున్నాం. పోర్టుల అభివృద్ధితో పాటు హైవే ఎక్స్‌ప్రెస్‌లు సరికొత్త వేగాన్ని అందిస్తున్నాయి. ఏపీలో రూ.లక్ష కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. ఈ రాష్ట్ర ప్రజలు ఎప్పుడూ భవిష్యత్తు వైపు చూస్తారు. సాఫ్ట్‌వేర్, ఐటీ సెక్టార్‌లో తెలుగువాళ్లకు మంచి పేరుంది. దేశ, విదేశాల్లో తెలుగువాళ్లు తమ సత్తా చాటుతున్నారు. ప్రతిభావం తులైన యువత సామర్థ్యం దేశానికి ఉపయోగపడాలి. చంద్రబాబు సారథ్యంలో మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఏపీ మారుతోంది. ప్రపంచంలో అనేక ప్రముఖ కంపెనీల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి. ఏపీలో గ్రోత్ ఎకో సిస్టం నిర్మిస్తున్నాం. సెమీకండక్టర్, డేటా సెంటర్ రంగాల్లో వేగంగా పనులు జరుగుతున్నాయి. కేంద్రం.. నక్కపల్లిలో భారీ ఫార్మా కంపెనీ నిర్మిస్తోంది. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే డబుల్ స్పీడ్‌తో ఏపీ అభివృద్ధి' అని మోదీ తెలిపారు. అనంతరం పలు ప్రాజెక్టులకు ప్రధాని శ్రీకారం చుట్టారు. రూ.17,912 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.4,727 కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మించారు. విశాఖపట్నం తర్లువాడలో సెమీకండక్టర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. సెమీకండక్టర్ ప్యాకేజింగ్, టెస్టింగ్ యూనిట్ తొలిదశకు శ్రీకారం చుట్టారు. రూ.468 కోట్ల వ్యయంతో సెమీకండక్టర్ ప్రాజెక్టును ప్రారంభిం చారు. కర్నూలు జిల్లాలో 4 రెన్యువబుల్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. రూ.5,550 కోట్ల వ్యయంతో పవర్‌గ్రిడ్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. కర్నూలు విండ్, సోలార్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ ప్రారంభించారు. రూ.3,547 కోట్ల వ్యయంతో కర్నూలు ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టు, అనంతపురం, కర్నూలులో రూ.823 కోట్ల వ్యయంతో.. చేపట్టిన సోలార్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ పథకం ప్రారంభిం చారు. రూ.27 కోట్లతో పెంచల కోన- ఎర్రపాడు హైలె వల్ బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. రూ.763 కోట్లతో ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్యాకేజీ-4, రూ.933 కోట్లతో ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్యాకేజీ-5 ప్రారంభించారు. రూ.160 కోట్లతో తాడిపత్రి 4 లేన్ బైపాస్ నిర్మాణానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్రమంత్రులు, రాష్ట్రమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. పేదల భూములను కాజేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదన్నారు. మరోవైపు భూముల ధరల సవరణతో రిజిస్ట్రేషన్ల ఆదాయం 20శాతం వరకు పెరిగిందని పొంగులేటి తెలిపారు. సచివాలయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని పేదల భూములు, ప్రభుత్వ భూములను అక్రమంగా కాజేసిన వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి నుంచి భూభారతి వరకు జరిగిన ప్రతి భూ లావాదేవీని ఫాస్ట్‌ట్రాక్ విధానంలో విచారిస్తున్నామని, అక్రమాలకు పాల్పడిన వారెవరైనా చట్టం ముందు నిలబెట్టడం ఖాయమని హెచ్చరించారు. ధరణి పోర్టల్‌ను అడ్డుగా చేసుకుని భారీ స్థాయిలో భూ అక్రమాలు, అక్రమ మ్యుటేషన్లు, ప్రభుత్వ భూముల బదిలీలు జరిగాయని అన్నారు. ప్రస్తుతం ప్రతి వ్యవహారాన్ని ఆధారాలతో సహా పరిశీలిస్తున్నామని, నిజాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. అంతేగాక ఎవరి హయాంలో ఎంత భూమి నిషేధిత జాబితాలో చేరిందో తేలుస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పుడు నిషేధిత జాబితాలో ఎంత భూమి ఉంది? ఆ భూములను ఎవరు, ఎప్పుడు, ఏ కారణాలతో చేర్చారు? తర్వాత ఎందుకు తొలగించారు? అనే ప్రతి అంశంపై సమగ్ర విచారణ జరుగుతోందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కూడా అదే స్థాయిలో పరిశీలిస్తున్నామని స్పష్టం చేశారు.కొత్తగా ఒక్క సెంటు భూమి కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు ధరణి పోర్టల్‌లో ఉన్న జాబితానే కోర్టుకు సమర్పించామని, వివాదాలు లేని ప్రైవేట్ ఆస్తులు లేదా ప్లాట్లను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అసత్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే 276 గ్రామాల్లో సర్వే పూర్తైందని, ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయిస్తామని చెప్పారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, కేవలం రెండు శాతం మాత్రమే అభ్యంతరాలు వచ్చాయని వివరించారు. రాష్ట్రంలో సుమారు 85 వేల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయని, వాటి విషయంలో సమగ్ర విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని కోణాల్లో ప్రభుత్వం చర్చిస్తోందని తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని, ఎవరికీ అనుకూలంగా లేదా వ్యతిరేకంగా వ్యవహరించే ప్రశ్నే లేదని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారమే ప్రతి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. క్యూర్ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్ను చూసి బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. కొల్లూరులో గత ప్రభుత్వం నిర్మించిన 2బీహెచ్‌కే ఇళ్లలో వర్షం వస్తే నీళ్లు కారుతున్నాయని మీడియా దృష్టికి వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అది గత ప్రభుత్వ నాణ్యతకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. అయినప్పటికీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆ ఇళ్లను కూడా మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినా, లబ్దిదారులు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే ÷నైల్ బిల్లులు చెల్లిస్తుందని మంత్రి ప్రకటించారు. భూముల మార్కెట్ విలువల సవరణ తర్వాత ప్రభుత్వం అంచనా వేసిన దానికంటే 10 నుంచి 20 శాతం వరకు అధిక ఆదాయం వచ్చిందని మంత్రి తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్స్ శాఖ ఆదాయం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు వార్షిక ఆదాయం సుమారు రూ.13 వేల కోట్లు ఉండగా, గత ఏడాది అది రూ.15 వేల కోట్లకు చేరిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.18 వేల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని వెల్లడించారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని మంత్రి పొంగులేటి తెలిపారు.

## భద్రాచలం వల్ల నిలకడగా గోదావరి

**భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్టు 1** భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం నిలకడగా ఉంది. శనివారం ఉదయం 11 గంటల నుంచి 56 అడుగుల వద్ద నిలకడగా ప్రవహిస్తోంది. నీటిమట్టం పెరగడంతో అధికారులు మూడో ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తున్నారు. నీటిమట్టం స్వల్పంగా తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మరోవైపు భద్రాచలం చుట్టుపక్కల ప్రాంతాల్లోని రహదారుల పైకి వరద నీరు చేరాయి. దీంతో భద్రాచలం నుంచి దుమ్ముగూడెం, చర్ల, వాజేడు, వెంకటాపురం, వి.ఆర్ పురం, వేలేరుపాడు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదలతో భద్రాద్రి కొత్తగూడెం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. గోదావరి నీటిమట్టం 55.90 అడుగులకు చేరింది. దాదాపు 15,84,657 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రస్తుతం గోదావరి వద్ద మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. మరోవైపు భద్రాచలం గోదావరి వరదలపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోన్‌లో మాట్లాడారు. రెవెన్యూ, పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రాచలంలోకి వరద నీరు రాకుండా చర్యలు వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గోదావరి వరదలపై ఉన్నతాధికారుల తో ఎప్పటికప్పుడు పరిస్థితిని మంత్రి సమీక్షించారు. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఇకపోతే భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చి, రెండు రోజుల వ్యవధిలోనే సుమారు 50 అడుగులు దాటి ఉధృతంగా ప్రవహిస్తోంది. శుక్రవారం అర్ధరాత్రి 53 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం శనివారం ఉదయానికి 55.1 అడుగులకు పెరిగింది. దీంతో అధికారులు మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న జిల్లా యంత్రాంగం అప్రమత్తమై సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించింది. జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్ వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటనే సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. భద్రాచలం-వెంకటాపురం మార్గంలో రహదారిపైకి వరద నీరు చేరింది. దీంతో భద్రాద్రి ఏజెన్సీలోని వివిధ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

# ఒక్కరోజులో రెండు లక్షలు దాటిన మీసేవ లావాదేవీలు

(మొదటి పేజీ తరువాయి)

మీసేవ వేదికను ప్రభుత్వం నిరంతరం బలోపేతం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఒక్క రోజులో రికార్డు స్థాయిలో ఎలాంటి అవాంతరాలు లేని లావాదేవీల ద్వారా దేశంలోనే నెంబర్ వన్ గవర్నమెంట్ ఆ÷-లైన్ ఎ÷-లాట్ ఫార్మ్ గా మీ సేవ నిలిచిందని మంత్రి అన్నారు. రోజు సరాసరి 70 నుంచి 80 వేల కార్యకలాపాలు మీసేవ ద్వారా నమోదవుతాయి. శుక్రవారం ఒకే రోజులో 2.20 లక్షలకు పైగా లావాదేవీలు నమోదయ్యాయి. వీటిల్లో ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన ఫ్యామిలీ కార్డు, రవాణాశాఖ, ఆదాయ ధృవీకరణ పత్రాల అప్లికేషన్లు మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. ఘనత తెలంగాణ ప్రభుత్వ డిజిటల్ సేవల వ్యవస్థపై ప్రజల్లో నెలకొన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిందని మంత్రి ప్రకటించారు. పనితీరును మెరుగుపరచడం, సేవల లభ్యతను విస్తరించడం, కొత్త పౌర సేవలను అందుబాటులోకి తీసుకురావడం, సాంకేతిక, మౌలిక వసతులను బలోపేతం చేయడం లాంటి చర్యల ఫలితంగానే ఈ మైలురాయి సాధ్యమైందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాల ద్వారా ఎలాంటి అంతరాయం లేకుండా ప్రజలకు సేవలను అందించడంలో విశేష కృషి చేసిన నిర్వాహకులు, సాంకేతిక బృందాలను మంత్రి అభినందించారు. మీసేవ ద్వారా ప్రస్తుతం ఫ్యామిలీ కార్డు, ఆదాయ, కుల, నివాస ధ్రువపత్రాలు, వివిధ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ యుటిలిటీ చెల్లింపులు, అలాగే పలు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సేవలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మీసేవ కేంద్రాల్లో డిజిటల్ వేదికల ద్వారా ప్రజలకు సులభంగా అందుబాటులో ఉన్నాయి. అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవలను మీసేవలో చేర్చడం, ఆధునిక సాంకేతికతను వినియోగించడం, సేవల నాణ్యత, వేగం, పారదర్శకతను మరింత మెరుగుపరచడం ద్వారా ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

## నల్ల చెరువు పునరుజ్జీవంలో హైడ్రా అహర్నిశలు కృషి

(మొదటి పేజీ తరువాయి)

అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ కొత్త శిఖరాలను అధిరోహిస్తూ సరికొత్త విజయాలను సాధిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే అత్యుత్తమ పని తీరును ప్రదర్శిస్తోందని ట్వీట్ ద్వారా తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో తలసరి ఆదాయం రూ. 4,18,931గా నమోదయ్యిందనీ, ఇది గతేడాది రూ. 3,80,031గా ఉందని గుర్తు చేశారు. ఒకే సంవత్సరంలో తాము 10.23 శాతం వృద్ధిని సాధించామనీ, ఇది రూ. 38,900 పెరుగుదల అని తెలిపారు. కఠోర శ్రమ, ఆర్థిక వృద్ధిపై దృష్టి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, అన్ని రంగాలలో సమతుల్య అభివృద్ధి, తాత్కాలిక విధానాల నుంచి విధాన ఆధారిత పాలనకు మారడం, శ్రద్ధతో కూడిన పని, నిరంతర సమీక్షలు, వివరాలపై శ్రద్ధ, భాగస్వాములతో నిరంతరం సంప్రదింపులు చేయడం ద్వారా ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం... గత దశాబ్దకాలపు వైఫల్య పాలనను, నిరాశావాద వాతావరణాన్ని తిప్పికొట్టి, ప్రతి పౌరునిలో ఆశావాదాన్ని, నమ్మకాన్ని నింపిందని వివరించారు. తమ విజయానికి మహిళలు, రైతులు, యువత అతిపెద్ద లబ్దిదారులని తెలిపారు. రాబోయే కాలంలో రాష్ట్రం మరింత గొప్ప విజయాలను సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## గోదావరి జలాలపై తెలంగాణకు నష్టం

**హైదరాబాద్,ఆగస్టు 1 :** గోదావరి జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ హక్కులను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తోందని టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాష్ట్ర విభజన తర్వాత గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన వాటాను అడ్డుకునేలా ఎత్తుగడలు వేస్తోందని విమర్శించారు. తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో గోదావరి జలాలను మళ్లించే కుట్రలు వేగవంతమయ్యాయని ఆరోపించారు. బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులను ప్రశ్నిస్తూ ఫిర్యాదులు చేయడం ద్వారా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) కూడా ఆంధప్రదేశ్ వైఖరికి అనుగుణంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గోదావరి నదిలో తెలంగాణకు 964 టీఎంసీల జలాలపై హక్కు ఉందని, ట్రిబ్యునల్ రక్షణ కలిగిన కేటాయింపులు చెల్లవని పేర్కొంటూ తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని ఆంధప్రదేశ్ కోరడం తెలంగాణ హక్కులను కాలరాయడమేనని కవిత అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి గోదావరి జలాల విషయంలో ఆంధప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వకుండా, తెలంగాణ ప్రజల హక్కులను పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

## సోషల్ మీడియాతో పాత్ర మరువలేనిది

(మొదటి పేజీ తరువాయి)

చూడటం లేదు. నేటి యువత న్యూస్‌ను రీల్స్ రూపంలో చూస్తోందని కేటీఆర్ అన్నారు.తెలంగాణలోనే ఎన్నో సందర్భాల్లో వార్తను వార్తలా రాయలేని పరిస్థితి లేదా..? ఒక అమ్మాయి మీద లైంగిక దాడి జరిగింది.. కేంద్ర మంత్రి కుమారుడు ఈ దుర్మార్గమైన పని చేశాడని ఆ అమ్మాయి తల్లీదండ్రులు వచ్చి ఫిర్యాదు చేస్తే వారం రోజులు ఏ మీడియా రిపోర్ట్ చేసింది..? సోషల్ మీడియానే లేకపోతే ఆ అమ్మాయికి న్యాయం జరిగే పరిస్థితి ఉందా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. నవతెలంగాణ దినపత్రిక 11వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సెమినార్‌లో 'రాజ్యాంగం ? ప్రజాస్వామ్యం ? పత్రికా స్వేచ్ఛ' అంశంపై కేటీఆర్ ప్రసంగించారు. లగచర్లలో గిరిజనుల మీద అకృత్యాలు జరిగితే ఏ మీడియా రాసింది.. నేను ఈ మాట అంటున్నందుకు దయచేసి ఎవరూ ఏం అనుకోవద్దు.. వాస్తవాలు చెబితే చేదుగానే ఉంటాయి. ఈ రోజున్న పరిస్థితుల్లో డైరెక్టుగా శాసనసభలో, బయట ప్రభుత్వంలో ఉన్న పెద్దలు జర్నలిస్టుల పట్ల అసహనం వ్యక్తం చేస్తే కూడా ఏ మీడియా ప్రశ్నించింది.. ? హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమి విషయంలో విద్యార్థులు కదం తొక్కే దాకా ఏ మీడియా రాసింది..?ఎక్కడుంది పరిశోధనాత్మక జర్నలిజం.. ఉందా..? నేను ఈ మాట అంటే మీలో చాలా మందికి మళ్లీ నాలో అహంకారం కనబడొచ్చు. నేను ఉన్నది ఉన్నట్టుగా అడుగుతున్నా.. ఉన్నదా రాసే పరిస్థితి.. చెప్పే పరిస్థితి ఉన్నదా..? అందరి ముందటే అడుగుతున్నా స్వేచ్ఛగా, నిర్భీతిగా పరిశోధనాత్మక కథనాలు వస్తున్నాయా..? వాస్తవాలు చెబితే నచ్చవన్నారు.

## ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం

(మొదటి పేజీ తరువాయి)

ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో ప్రాజెక్ట్ నుండి సాగునీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేస్తామన్నారు. అయితే, గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో నీటి నిల్వలు కొంత తక్కువగా ఉన్నాయని, ఈ పరిస్థితిని రైతులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో నీరు నింపకపోవడంపై బీఆర్ఎస్ పార్టీ కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి మండిపడ్డారు. సాంకేతిక లోపాలు, డిజైన్ వైఫల్యాల వల్ల దెబ్బతిన్న ఈ మూడు ప్రాజెక్టుల పునరుద్ధరణ విషయంలో తమ ప్రభుత్వం తీసుకుంటున్న శాస్త్రీయ చర్యలను సెంట్రల్ వాటర్ కమిషన్ కూడా ఏకీభవించిందని వివరించారు. ఈ మూడు బ్యారేజీల పునరుద్ధరణకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌ను నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వమని, అది ప్రాణహిత-చేవెళ్ల పథకంలో భాగమని స్పష్టం చేసిన మంత్రి.. దాన్ని కూడా తామే కట్టినట్లు బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన డ్యాములు 60 ఏళ్లు పూర్తయినా ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయని, కానీ బీఆర్ఎస్ నిర్మించిన ప్రాజెక్టులు మాత్రం కొద్ది ఏళ్లకే ధ్వంసం అయ్యాయని ఎద్దేవా చేశారు. కేవలం ఉమ్మడి నిజామాబాద్ జిల్లానే కాకుండా దక్షిణ తెలంగాణ సాగునీటి పరిస్థితులను కూడా ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం నాగార్జున సాగర్‌కు కూడా ఎగువ నుండి నీళ్లు వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయని, రైతాంగానికి సాగునీటి కొరత లేకుండా చూసేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చ

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగిసేలోపు ఓ నివేదికను సమర్పించే దిశగా ఈ కమిటీ కార్యాచరణ రూపొందించనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కమిటీ సభ్యులు దానం నాగేందర్, మధుసూదన్ రెడ్డి, యశస్విని రెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, కోవా లక్ష్మి, కూనంనేని సాంబశివరావు, మాణిక్ రావు పాల్గొన్నారు. మరోసారి హేట్ బిల్, స్పీచ్ బిల్లు కాపీలను సభ్యులందరికీ చైర్మన్ పొన్నం ప్రభాకర్ ఇచ్చారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. వారం రోజుల్లో మరోసారి తమ కమిటీ సమావేశం కానుందని తెలిపారు. వచ్చే సమావేశంలో సభ్యులందరీ నుంచి సూచనలను తీసుకుంటామని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో విద్వేషపూరిత ప్రసంగాల నిరోధానికి చట్టం తీసుకువస్తామని స్పష్టం చేశారు. శాసనసభలో విద్వేషపూరిత ప్రసంగాలు చేయకుండా తమ కమిటీ నివేదిక సిద్ధం చేస్తుందని తెలిపారు. ఆయా రాజకీయ పార్టీలతో పాటు సమాజంలో పేరొందిన వారి సలహాలు తీసుకుంటామని అన్నారు. వ్యక్తుల గౌరవం కాపాడే విధంగా తమ కమిటీ నివేదిక ఉంటుందని వివరించారు. భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగించబోమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ఎల్లారెడ్డిపల్లెలో కళాజాతతో ఓటు నమోదు, ప్లాస్టిక్ నివారణపై విస్తృత అవగాహన

- జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సాంస్కృతిక సారధి రాగుల శంకర్ బృందం ఆకట్టుకున్న ప్రదర్శన




**ములుగు జిల్లా, వెంకటాపూర్ మండలం, ఎల్లారెడ్డిపల్లి, ఆగస్టు 1 (పీపుల్స్ న్యూస్)** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార ఽ పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక సారధి కళాకారుడు రాగుల శంకర్ బృందం పాటలు, నృత్యాలు, నాటికల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించింది. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని కళాకారులు సందేశం ఇచ్చారు. ఎన్నికల సమయంలో ప్రతి ఓటరు బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సింగిల్ యూజ్ ప్లాస్టక్ వల్ల పర్యావరణానికి, జీవవైవిధ్యానికి కలిగే నష్టాలను వివరిస్తూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి వస్త్ర సంచులు, పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని ప్రజలకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కూడా అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. కళాజాతలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళాకారుల ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా చైతన్య సందేశాలను గ్రామీణ ప్రాంతాలకు చేరవేయడంలో కళాజాత కార్యక్రమాలు సమర్థవంతమైన వేదికగా నిలుస్తున్నాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 8 మంది కళాకారులు పాల్గొన్నారు. వారిలో రాగుల శంకర్ (టీమ్ కోఆర్డినేటర్), మార్త రవి, ఎండి రహీముద్దీన్, బోడ కిషన్, ఉప్పుల విజయకుమార్, పోలెపాక తిరుపతి, గోల్కొండ నరేష్, మొగిలి చర్ల రాము పాల్గొన్నారు. గైర్హాజరు అయిన కళాకారులు ఎవరూ లేరని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా ముగియగా గ్రామ ప్రజలు కళాకారులను అభినందించారు.

## డ్రైవర్లు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలి..

- ఎస్సై త్రిలోక్ నాథ్ రెడ్డి.



**రేగొండ,ఆగస్టు 1( పీపుల్స్ న్యూస్**
గ్రామీణ ప్రాంత ప్రయాణికులను, కూలీలను గమ్య స్థానాలకు చేరవేయడంలో డ్రైవర్లు నిదానంగా డ్రైవింగ్ చేయాలని గోరి కొత్తపల్లి ఎస్సై త్రిలోక్ నాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎస్సై త్రిలోక్ నాథ్ రెడ్డి శ్రీ బుగు లోను వెంకటేశ్వర స్వామి ఆటో యూనియన్ వారితో సమావేశమై రోడ్డు భద్రతల, ప్రమాదాల నివారణ పై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్సై త్రిలోక్ నాథ్ రెడ్డి చేతుల మీదుగా ఆటో డ్రైవర్లకు యూనిఫామ్, ఐడి కార్డ్స్ అందజేశారు. ప్రతి వాహనదారుడు సరియైన కాగితాలు కలిగి ఉండి డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని, డ్రైవింగ్ లో అతివేగం కన్నా నిదానంగా ప్రయాణికులను, కూలీలను గమ్య స్థానాలకు చేర్చాల్సిన బాధ్యత ఆటో డ్రైవర్ల పై ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు గంట జయపాల్, ఉపాధ్యక్షులు బొంగు బిక్షపతి, కోశాధికారి మార్గ కమలాకర్, వావిలాల రమేష్, పోతిరెడ్డి సాంబయ్య, తనువుల రాజయ్య, కార్యవర్గ సభ్యులు ఆటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా మాదూరి ముక్తేశ్వర్..




**రేగొండ,ఆగస్టు 1 (పీపుల్స్ న్యూస్)** రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా మాదూరి ముక్తేశ్వర్ ను నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. రేగొండ మండల కేంద్రానికి చెందిన విద్యావేత్త యువకులు, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు మాదూరి ముక్తేశ్వర్ ఆర్యవైశ్య ఐక్యతకు, సంఘం బలోపేతం సేవా భావాన్ని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు ముక్తేశ్వర్ ను రాష్ట్ర కార్యదర్శిగా ప్రకటించారు. ఆర్యవైశ్య మహాసభలకు ఐక్యతకు, మండలం జిల్లాలో ఆర్య వైశ్యుల పటిష్టతకు ఈ పదవి నాకు ఇచ్చినందుకు ఎంతో ఆనందంగా సంతోషంగా ఉందని ముక్తేశ్వర సంతోషం వెలిబుచ్చారు. ఈ పదవి రావడంతో తనకు మరింత బాధ్యత పెంచిందన్నారు. తనకు ఈ పదవి కట్టబెట్టిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శిరువ అనిల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుల పవిత్రం శ్రీనివాస్ లకు ముక్తేశ్వర్ ప్రత్యేక తలు తెలిపారు.

# సదరం--యూడీఐడీ కార్డుల జారీని వేగవంతం చేయాల

- జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు
- అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం--యూడీఐడీ కార్డులు అందేలా చర్యలు
- సదరం--యూడీఐడీ కార్డుల జారీపై సెర్ప్ సీఈఓ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్







**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 01 (పీపుల్స్ న్యూస్)**
అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం-- యూడీఐడీ కార్డులు సకాలంలో అందేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సెర్ప్ సీఈఓ దివ్య సదరం-- యూడీఐడీ కార్డుల జారీ పురోగతిపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, ముఖ్య వైద్యాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి పాల్గొన్నారు.
సదరం--యూడీఐడీ కార్డుల జారీ పురోగతి, జిల్లాల వారీగా నమోదవుతున్న దరఖాస్తులు, పెండింగ్ కేసులు, కేంద్రాల పనితీరు, మౌలిక వసతులపై సెర్ప్ సీఈఓ వీసీ ద్వారా సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ బోర్ఢదే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ ప్రభుత్వం సదరం-- యూడీఐడీ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులలో అర్హులైన వారందరికీ సదరం ధృవపత్రాల జారీని వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం-- యూడీఐడీ కార్డులు అందేలా క్షేత్రస్థాయిలో చురుకుగా పని చేయాలని సూచించారు. జిల్లాలో యూడీఐడీ మూల్యాంకన కేంద్రంలో అవసరమైన పరికరాలు, స్పెషలిస్ట్ వైద్యులు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకుని దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సకాలంలో సదరం-- యూడీఐడీ ధృవ పత్రాలు జారీకి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ డి ఓ రవీందర్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్ర శేఖర్, విద్యా శాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి తోటి స్నేహితులు ఆర్థిక భరోసా..

- తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారిన పిల్లలు
- స్నేహితుల తరపున రూ. 25 వేల ఆర్థిక సాయం


**రేగొండ,ఆగస్టు 1 (పీపుల్స్ డిజిటల్ న్యూస్)**



అకాల మరణం చెందిన పాఠశాల మిత్రుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆర్థిక చేయూతనందించి స్నేహ స్నేహానికి ఉన్న గొప్పదనాన్ని చాటి చెప్పారు. రేగొండ మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన కంచరకుంట్ల శ్రీనివాస్ రెడ్డి ఇటీవలే గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. ఏడాది క్రితమే శ్రీనివాస్‌రెడ్డి భార్య కూడా మరణించడంతో, తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు పిల్లలు అనాథలుగా మారారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన బాల్య మిత్రులు తక్షణమే స్పందించారు. 2002వ సంవత్సరంలో శ్రీనివాస్ రెడ్డితో కలిసి పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒక్కటై తమ వంతు సహాయంగా రూ. 25,000 ఆర్థిక సాయాన్ని సేకరించి శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. చిన్ననాటి మిత్రుడిని కోల్పోవడం అత్యంత బాధాకరమని, ఆ పిల్లలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రజిత, మంజుల, సువర్ణ, మనోహర్, చందు, రాజు, రాజేందర్, భాస్కర్, సంతోష్, అమరేందర్, తిరుపతి, మధుకర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నయ్య ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రారంభించిన మంత్రి సీతక్క







**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 01 ( పీపుల్స్ న్యూస్)**
ములుగు పట్టణ కేంద్రానికి చెందిన చెందిన యువకుడు కన్ని కి ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ మంత్రి సీతక్క,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సహకారంతో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ పెట్టడానికి ఆర్థికపరమైన సహకారాన్ని అందిస్తూ షాప్ పెట్టడానికి సహకరించగానేడు రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారుయువకునికి ఆర్థికపరమైన ఉపాధి కల్పిస్తూ సహకరించినందుకు మంత్రి సీతక్క జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ని అభినందించారు. నూతనంగా ప్రారంభిస్తున్న కన్నయ్య ఫాస్ట్ ఫుడ్ సెంటర్ న్యాయంగా నిర్వహించి ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి సీతక్క కన్ని కి సూచించారుఅలాగే ఐ లవ్ ములుగు సర్కిల్ లో మొక్కజొన్న కంకులు అమ్ముకునే బందారుపల్లి గ్రామానికి చెందిన వృద్ధ వికలాంగురాలు నీలం సాంబలక్ష్మి గారికి స్టాండ్ గొడుగు అందించారుఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి చింతనిప్పుల బిక్షపతి,డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పల్లె జైపాల్ రెడ్డి,ఆత్మ కమిటీ జిల్లా డైరెక్టర్ జక్కుల రేవంత్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి,ములుగు మాజీ ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి,మున్సిపాలిటీ కౌన్సిలర్ సిలువేరు సాంబయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టెవాడ తిరుపతి,ములుగు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభినయ్ చారి,నాయకులు గంగ్రకోట సుధీర్,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**రామగుండం,ఆగష్టు 1**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్‌లో స్పెక్ట్రా స్కూల్ సమీపంలో రూ. 60 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన రహదారులు,డ్రైనేజీలు, తాగునీటి వంటి అన్ని మౌలిక సదుపాయాలను అందిస్తామని తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ ఉండదని,ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్,4వ డివిజన్ కార్పొరేటర్ కంకణాల మౌనిక రాజు, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు,కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# షీ టీమ్ అవగాహన సదస్సు



**రామగుండం,ఆగస్టు 1**

రామగుండం సిపి ఆదేశాల మేరకు పెద్దపెల్లి షీ టీమ్ గోదావరిఖని,అడ్డగుంటపల్లి లోని కాకతీయ జూనియర్ కాలేజీ విద్యార్థులకు షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ఐ లావణ్య మాట్లాడుతూ విద్యార్థుల ఎలా ఉండాలి,పోక్సో యాక్ట్ గురించి, సోషల్ మీడియా ప్రభావం పిల్లలపై ఎలా ఉంది, విద్యార్థుల ప్రవర్తన నియామవళి గురించి తెలిపారు.మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ గురించి తెలిపారు.ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్,ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిఘా ఉంటుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు,విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100/112 నంబర్ కు డయల్ చేయాలని,అలాగే అన్లైన్ మోసాలకు గురైతే 1930 కి ఫోన్ చేయాలనీ,మహిళలకు ప్రయాణ సమయంలో ట్రావెలింగ్ సేఫ్టీ అప్ ు- సేఫ్ యాప్ వాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపేందర్,ఉపాధ్యాయులు మరియు షీ టీమ్ సభ్యులు,సురేష్,మౌనిక, స్నేహలత పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా

- డాక్టర్ మానికేశ్వర్ రెడ్డి
- పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు ఇవ్వండి.
- రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు బంక కళావతి



**రామగుండం,ఆగస్టు 1:-**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శనివారం ఆగస్టు 1 నుండి 7వరకు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా శనివారం రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తల్లిపాల విశిష్టతపై శనివారం మహిళలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తల్లి బిడ్డకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు బంక కళావతి, సెక్రెటరీ కంజాపురం జయప్రద, ట్రెజరర్ వడ్లకొండ ఉమారాణి అధ్యక్షతన లక్ష్మీపూర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ మానికేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిపాలు - బిడ్డకు మొదటి టీకా వంటిదని,పుట్టిన గంటలోపు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు.తల్లి, బిడ్డ ఆరోగ్యానికి మురుపాలు పునాది లాంటివని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ తానిపర్తి విజయలక్ష్మి,సీనియర్ లయన్ సభ్యులు మేడిశెట్టి గంగాధర్,గోవర్ధన్ రెడ్డి,ఆరోగ్య కేంద్రం ఇంచార్జ్ పారిజాతం పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి : ఏవో పద్మజ

**రాజాపేట ఆగస్టు 1**

ఎల్ నినో ప్రభావం వల్ల తీవ్ర వర్షాభావం నెలకొనడంతో రైతులు వరిసేద్యం చేసి నష్టపోవద్దని ప్రత్యామ్యాయ తక్కువ నీరు అవసరమయ్యే పంటలు వేసుకోవాలని వ్యవసాయ అధికారిని పద్మజ కోరారు. రాజాపేట మండలం బొందుగుల క్లస్టర్ పరిధిలో రైతులు ప్రజలతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ నమిల మహేందర్ గౌడ్, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్ లు మాట్లాడుతూ కందులు పెసర మినుములు జొన్నలు సజ్జలు కూరగాయ పంటలు వేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని పొలాల వద్ద ఊట కుంటలు ఏర్పాటు చేసుకోవాలని నీటిని వృధా చేయొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పయ్యావుల ఎల్లయ్య, ఉపసర్పంచ్ అభిద్, సెక్రటరి శ్రీనివాస్, డైరెక్టర్ లు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో 640 అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ప్రారంభం









**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 01( పీపుల్స్ న్యూస్**

శనివారం నుండి ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు (ఆగస్టు 1--7) ములుగు జిల్లాలోని 640 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ (అంగన్‌వాడీ) సంయుక్త ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల లబ్ధిదారులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.రాబోయే 10 రోజుల పాటు ఎస్ హెచ్ జీ. సమాఖ్య సంఘాల మహిళలకు, అలాగే డిగ్రీ, నర్సింగ్ మెడికల్ కళాశాల విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. అదేవిధంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా వివిధ అవగాహన కార్యక్రమాలు, ప్రచార కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టబడతాయి. తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలు, పుట్టిన గంటలోపు శిశువుకు తల్లిపాలు ఇవ్వడం, మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, తల్లి శిశువు ఆరోగ్యానికి తల్లిపాల ప్రాధాన్యత, సరైన పోషకాహారం, శిశు సంరక్షణ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించబడుతుంది.ములుగు జిల్లాలో ప్రస్తుతం 1,429 మంది గర్భిణులు మరియు 682 మంది బాలింతలు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. వీరితో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా చురుకుగా పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ అధికారి ఈ.పీ. ప్రేమలత సంబంధిత అధికారులు కోరారు.

# గోదావరి వరద శాంతించాలని ప్రత్యేక పూజ.

- చీకుపల్లి--పెద్దగొల్లగూడెం దెబ్బతిన్న డైవర్షన్ రోడ్డును పరిశీలన...
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,
- గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క















**ములుగు వాజేడు ప్రతినిధి ఆగస్ట్ 01 (పీపుల్స్ న్యూస్**

గోదావరి వరద శాంతించాలనిశనివారం వాజేడు మండలంలోని ముళ్ళకట్ట - పూసూరు వంతెన వద్ద రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ,జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పిఓ లెనిన్ వస్తల్ టోప్పో లతో కలిసి పరిశీలించి గోదావరి వరద శాంతించాలని ప్రత్యేక పూజ చేశారు. అనంతరం చీకుపల్లి --పెద్దగొల్లగూడెం గ్రామాల మధ్య ఇసుకవాగు వంతెన వద్ద భారీ వర్షాలకు దెబ్బతిన్న డైవర్షన్ రోడ్డును పరిశీలించి, పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.గోదావరి నది వరద ప్రవాహంపై అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, బ్యాక్ వాటర్ ద్వారా గ్రామాలు కాలనీలు ముంపుకు గురైతే వెంటనే ఆ కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏ ఎస్ పి మనన్ భట్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి,ఆర్డీవో కృష్ణవేణి, తహసిల్దార్, ఎం పి డి ఓ, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఐఎన్‌టీయూసీ నాయకుడు కర్క నాగరాజు

- విద్యార్థి ఉద్యమాల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న మంత్రి
- కార్మికుల సేవే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచన

**బాలానగర్ ఆగస్టు 01 ( పీపుల్స్ న్యూస్)**



రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కూకట్‌పల్లి నియోజకవర్గ ఐఎన్‌టీయుసీ అధ్యక్షుడు కర్క నాగరాజు శనివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరూ గతంలో విద్యార్థి ఉద్యమాల్లో కలిసి పనిచేసిన రోజుల్ని స్మరించుకుంటూ ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో విద్యార్థి నాయకుడిగా తనతో కలిసి పనిచేసిన అనుభవాలను కర్క నాగరాజు గుర్తు చేశారు. విద్యార్థి ఉద్యమాల నుంచి ప్రజా ఉద్యమాల వరకు సాగిన ప్రయాణంలో పొందిన అనుభవాలు తమ రాజకీయ, సామాజిక జీవితానికి ఎంతో దోహదపడ్డాయని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత పి. జనార్ధన్ రెడ్డి (పీజేఆర్) కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహానేత అని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని కర్క నాగరాజుకు సూచించారు. కార్మిక నాయకుడిగా బాధ్యతలను మరింత సమర్థంగా నిర్వహిస్తూ, కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, వారి హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుంటుందని స్పష్టం చేశారు.కర్క నాగరాజు కూడా కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, కార్మికుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని మంత్రికి తెలిపారు. కార్మికుల హక్కుల సాధన, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి భద్రత వంటి అంశాలపై మరింత చొరవతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ నాయకులు ఎర్ర కృష్ణ కుమార్, మొహ్సిన్ ఖురేషీ తదితరులు పాల్గొని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని పలు అంశాలపై చర్చించారు. ఈ భేటీ విద్యార్థి ఉద్యమాల నుంచి ప్రజా సేవ వరకు సాగిన అనుబంధాన్ని మరోసారి గుర్తు చేస్తూ, కార్మిక సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబించిన సందర్భంగా నిలిచింది

# బోగత జలపాతాన్ని సందర్శించిన రాష్ట్ర మంత్రి అనసూయ సీతక్క

- పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలి.. అనుమతి ఉన్న ప్రాంతాల్లోనే సందర్శించాలి: మంత్రి సీతక్క







**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 01 (పీపుల్స్ న్యూస్)**
ములుగు జిల్లా వాజేడు మండలంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బోగత జలపాతాన్ని రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా జలపాతం పరిసర ప్రాంతాలను పరిశీలించిన మంత్రి, పర్యాటకుల భద్రతకు సంబంధించిన అంశాలపై అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. వర్షాకాలంలో జలపాతాలు, వాగులు, సెలయేళ్ల వద్ద నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉన్నందున పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు వచ్చే సందర్శకులు తమ భద్రతను దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అధికారులు అనుమతించిన, భద్రతా పరంగా సురక్షితమైన ప్రాంతాల్లో మాత్రమే పర్యాటకులు సందర్శించాలని మంత్రి సూచించారు. అడవుల్లోని అనుమతి లేని ఇతర జలపాతాలు, వాగులు, సెలయేళ్ల వద్దకు వెళ్లి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని స్పష్టం చేశారు. వర్షాలు కురుస్తున్న సమయంలో అడవుల్లోని వాగులు, జలపాతాల వద్ద నీటి ప్రవాహం, ప్రవాహ వేగం ఎప్పుడు పెరుగుతుందో అంచనా వేయడం కష్టమని, ముఖ్యంగా యువత అత్యుత్సాహానికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లకుండా అధికారులు ఏర్పాటు చేసిన సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. పర్యాటకుల భద్రతకు ప్రాధాన్యతబోగత జలపాతం ములుగు జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో సందర్శకులకు సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని మంత్రి సూచించారు. పర్యాటకుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రకృతి అందాలను ఆస్వాదించడంతో పాటు ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా అధికారుల సూచనలు పాటించాలని మంత్రి సీతక్క పర్యాటకులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# రాగూర్స్ హై స్కూల్ లో ఘనంగా గోరాంటాకు వేడుకలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 (పీపుల్స్ న్యూస్) :** ఆషాడ మాసం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ లో గల రాగూర్స్ హై స్కూల్ లో గోరాంటాకు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు గోరాంటాకు పెట్టుకుని ఉత్సాహంగా జరుపుకున్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బండారు సాయికుమార్ మాట్లాడుతూ ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం అనేది మన సంప్రదాయాల్లో ఒక ప్రత్యేకమైన ఆచారం ఉందన్నారు. గోరింటాకు శుభానికి, సౌభాగ్యానికి ప్రతీక అని అన్నారు. వర్షాకాలంలో గోరింటాకు పెట్టుకోవడం అనేది అందం, సంప్రదాయానికి మాత్రమే పరిమితం కాదని, ఆరోగ్య పరంగా కూడా కొన్ని ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎడ్యుకేషనల్ ట్రస్టు వ్యవస్థాపకులు ఇక్కుర్తి నారాయణ రావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయాన్ని సందర్శించిన వరంగల్ జడ్జి మైత్రేయి



**ములుగు జిల్లా, ప్రతినిధి ఆగస్టు 1 (పీపుల్స్ న్యూస్)**



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రసిద్ధ చారిత్రక, పర్యాటక క్షేత్రమైన రామప్ప దేవాలయంను వరంగల్ జడ్జి మైత్రేయి శనివారం సందర్శించారు. ఆలయ విశిష్ట శిల్పకళ, కాకతీయుల నిర్మాణ వైభవాన్ని ఆసక్తిగా పరిశీలించిన ఆమె, ఆలయ ప్రాంగణాన్ని సందర్శించి అక్కడి ప్రత్యేకతలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ్జి మైత్రేయి వెంట వెంకటాపూర్ రెండవ ఎస్ఐ సతీష్, దేవాదాయ శాఖ అధికారులు, పర్యాటక శాఖ సిబ్బంది, టూరిస్ట్ పోలీసులు హాజరై భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయ ప్రాంగణంలో సందర్శకులకు అందిస్తున్న సౌకర్యాలు, పరిశుభ్రత, భద్రతా చర్యల గురించి సంబంధిత అధికారులు వివరించారు. రామప్ప ఆలయానికి దేశ విదేశాల నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తుండటంతో, సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు సమాచారం. ఆలయ చారిత్రక విశిష్టత, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, పర్యాటకులు జడ్జి మైత్రేయిని ఆహ్వానించి ఆలయ ప్రాధాన్యంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. సందర్శన ప్రశాంత వాతావరణంలో కొనసాగగా, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించారు. రామప్ప ఆలయాన్ని సందర్శించిన అనంతరం ఆమె ఆలయ పరిసర ప్రాంతాలను కూడా పరిశీలించి అక్కడి సహజ సౌందర్యాన్ని ఆస్వాదించారు.

# బీసీ ప్రజల అభ్యున్నతికి కృషి

- జాతీయ బీసి నాయకులు ఆర్ కృష్ణయ్య..
- బీసీ సంఘం జాతీయ కార్యదర్శిగా ఆర్ కే గౌడ్ నియామకం..



**హైదరాబాద్ ఆగస్టు 01(పీపుల్స్ న్యూస్):** బీసీ ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘము అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. శనివారం ఆసంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్ కి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆర్ కే గౌడ్ మాట్లాడుతూ, బీసీ ప్రజల సంక్షేమం కోసం, వారి అభివృద్ధికి పాటు పడతానని అన్నారు. నాపై నమ్మకంతో ఈయొక్క పదవి ఇచ్చినందుకు ఆర్ కృష్ణయ్యకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్ రాజేందర్ జాతీయ కన్వీనర్, అనంతయ్య బీసీ ఐక్య వేదిక, కడారి శివకుమార్ యాదవ్ బీసీ స్టూడెంట్ కన్వీనర్, అంజి గౌడ్ విద్యార్థి విభాగం, గౌరిగ మల్లేష్ యాదవ్ సీనియర్ బీసీ నాయకులు శెట్టి వంశీ నిఖిల్ విద్యార్థి నాయకులు బి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జరిమానా కాదు... చైతన్యమే ముఖ్యం!

- పస్రా పోలీసుల వినూత్న రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం
- ఎస్సై తాజుద్దీన్






**ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 1 (పీపుల్స్ న్యూస్)**
రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ తాజుద్దీన్




ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ప్రత్యేక ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ హైవేపై ప్రయాణించే లారీ, ట్రాక్టర్, ఆటో డ్రైవర్లు, ఇతర వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యక్షంగా సూచనలు చేస్తూ భద్రతా నియమాలను వివరించారు. ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ, నేషనల్ హైవేపై పశువులను నిర్లక్ష్యంగా వదిలేయడం వల్ల తీవ్ర ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆవులు, ఎద్దులు వంటి పశువులను రోడ్లపైకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వాటిని రోడ్డు దాటించేటప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. చిన్న నిర్లక్ష్యమే అమాయకుల ప్రాణాలను బలితీసుకునే పరిస్థితి తీసుకురావొచ్చని హెచ్చరించారు. అదేవిధం గా లారీలు, ట్రాక్టర్లు, ఆటోలు నడిపే డ్రైవర్లు వాహనాల వెనుక భాగంలో రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు, చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ వంటి వాహన పత్రాలు ఎప్పటికప్పుడు వెంట ఉంచుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుని అవసరమైతే




వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. మైనింగ్ వాహనాల యజమానులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, మైనర్లకు లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తులకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వవద్దని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పస్రా కూడలిలో గతంలో పలుమార్లు అవగాహన కల్పించినప్పటికీ కొందరు వాహనదారుల నిర్లక్ష్యం కొనసాగుతుండటం ఆందోళనకరమని తెలిపారు. జరిమానా విధించడం మా లక్ష్యం కాదు... ప్రజల ప్రాణాలను కాపాడటమే మా ధ్యేయం" అని ఎస్ఐ తాజుద్దీన్ పేర్కొన్నారు. "రోడ్డు భద్రతే మా బాధ్యత -- Telangana Police: For You, With You, Alwayo అనే సందేశంతో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

# రేజింతల్ రైతులకు ఊరట



**జహీరాబాద్, ఆగస్టు 1:** నిమ్జ్ ప్రాజెక్టు కోసం సారవంతమైన వ్యవసాయ భూములు బలవంతంగా స్వాధీనం చేసుకోవద్దని సంగారెడ్డి జిల్లా రేజింతల్ గ్రామ రైతులు కొన్నేండ్లుగా నిరసనలు, ఆందోళనలు చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. నిమ్జ్ ప్రాజెక్టు కోసం అధికారులు గ్రామంలో 1880 ఎకరాల ప్రభుత్వ, పట్టా భూములు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అందులో ఇప్పటికే అధికారులు ప్రభుత్వ భూములు సేకరించి బాధిత రైతులకు పరిహారం చెల్లించారు. మూడు పంటలు పండే సారవంతమైన భూములు సేకరిస్తే తమ జీవనాధారం దెబ్బతింటుందని, భూసేకరణ, పునరావాసం, పునర్వ్యవస్థీకరణ హక్కు చట్టం-2013 స్ఫూర్తికి విరుద్ధమని బాధిత రైతులు మొదటి నుంచి వాధిస్తున్నారు. ఈ విషయమై పలుసార్లు సంగారెడ్డి కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్, నిమ్జ్ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. అయినా వినకుండా అధికారులు బలవంతంగా భూసేకరణ చేపట్టేందుకు యత్నించగా, బాధిత రైతులు హైకోర్టును ఆశ్రయించారు. భూసేకరణపై బాధిత రైతులకు గతంలో హైకోర్టులో స్టే లభించింది.

# ఆషాఢ బోనాల పండుగకు రాష్ట్ర ప్రభుత్వ అండ.

● కూకట్‌పల్లిలో 138 ఆలయ కమిటీలకు ఆర్థిక సహాయ నిధుల చెక్కుల పంపిణీ ఘనంగా నిర్వహణ

బాలానగర్ ఆగస్టు 01 ( పీపుల్స్ న్యూస్) సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీలో తెలంగాణ ఆత్మగౌరవానికి, సంస్కృతి–సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, పండుగల నిర్వహణకు తన ప్రాధాన్యతను మరోసారి చాటిచెప్పింది. రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ కమిటీలకు ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహాయ నిధుల చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని భరత్ నగర్ శ్రీ హరిహర క్షేత్రం ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధల నడుమ, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ బండి రమేష్, కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి పుష్పా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని 138 ఆలయ కమిటీల అధ్యక్షులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయ నిధుల చెక్కులను అతిథులు స్వయంగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయాల అభివృద్ధి, బోనాల పండుగలను మరింత వైభవంగా నిర్వహించేందుకు ఈ నిధులు



ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

-- బోనాలు తెలంగాణ సంస్కృతికి జీవనాడి: బండి రమేష్

ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ బండి రమేష్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ప్రజల విశ్వాసం, భక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. జగజ్జనని అమ్మవారి కటాక్షం రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని, సంక్షేమం మరియు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన వివరించారు. ఆలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక సంప్రదాయాల పరిరక్షణ, ధార్మిక వేడుకల నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.

-- ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వ ప్రత్యేక చొరవ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం బోనాల పండుగ సందర్భంగా ఆలయ కమిటీలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ, సంప్రదాయ ఉత్సవాల నిర్వహణకు చేయూతనిస్తోందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలిపారు. ఈ నిధులతో ఆలయాల్లో అవసరమైన ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలు, పండుగ నిర్వహణ మరింత సమర్థవంతంగా జరిగే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు.భక్తులతో కళకళలాడిన కార్యక్రమం భరత్ నగర్ శ్రీ హరిహర క్షేత్రం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని వివిధ ఆలయ కమిటీల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆధ్యాత్మిక వాతావరణంలో సాగిన ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం బోనాల పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచగా, ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, సంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి ఉందనే సందేశాన్ని మరోసారి ప్రజల్లో బలంగా చాటిచెప్పింది.

# అవయవ దానం - అత్యున్నతమైన దానం : డాక్టర్ పరికిపండ్ల అశోక్...!




జనగామ ఆగస్టు1 అన్ని దానాల్లో కెల్లా అవయవ దానం అత్యున్నతమైన దని... మానవ జన్మకు మహా అవకాశమని, నేత్ర దానం తో అంధుల్లో వెలుగులు, అవయవ దానంతో ఆరిపోయే ప్రాణాలకు ఆయుష్షును, దేహ దానంతో భావి వైద్యుల పరిశోధనలకు ఉపయోగపడ వచ్చునని, ప్రతి ఒక్కరూ అవయవ దానానికి ముందుకు రావాలనీ... తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు డాక్టర్ అశోక్ పరికిపండ్ల పిలుపునిచ్చారు. జనగామ లోని ప్రనామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ లో తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల సంఘం ఆధ్వర్యంలో... ప్రముఖ సామాజికవేత్త డే కేర్ సెంటర్ సూపరింటెండెంట్ కన్నా పరశురాములు అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పరికిపండ్ల అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... చనిపోయిన తర్వాత అవయవాలను కాల్చడం ద్వారా బూడిద పాలు, మట్టిలో పాతడం ద్వారా మట్టిపాలు చేయకుండా... అవయవ దానం చేసి చిరంజీవులుగా మిగిలి పోవాలని తెలిపారు. భారతదేశంలో 12 లక్షల మంది అంధులు ఇంతవరకు ప్రపంచాన్ని చూడలేక, నేత్ర దాతల కోసం ఎదురు చూస్తున్నారని...ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి మోహన కృష్ణ భార్గవ, వయోవృద్ధుల సెంటర్ సభ్యులు లగిశెట్టి శంకర్ లింగం, మంగ బిక్షపతి, బాలరాజు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలింపూర్ గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడిగా... వంగాల శ్రీకాంత్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక...!!

జనగామ/ బచ్చన్నపేట, ఆగస్టు1 : జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని ఆలింపూర్ గ్రామ రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని... శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా వంగాల శ్రీకాంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతో పాటు కమిటీ ఉపాధ్యక్షుడిగా వంగపల్లి రంగారెడ్డి, కార్యదర్శిగా చిర్ర తిరుపతిరెడ్డి, సహాయ కార్యదర్శిగా గంట తిరుపతిరెడ్డి, కోశాధికారిగా పెదపాటి కరుణాకర్ రెడ్డిలు ఎన్నికైనారు. సంఘానికి ముఖ్య సలహాదారులుగా గంట తిరుమల్ రెడ్డి, గూడ రవిందర్ రెడ్డి, దండ్యాల జనార్ధన్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... తన పై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సంఘ నాయకులకు, సభ్యులకు ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. రెడ్డి సంఘం అభ్యున్నతికి, సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమాజంలో



అందరినీ కలుపుకొనిపోతూ, సంఘ బలోపేతానికి, యువత భవిష్యత్తుకు ఉపయోగపడే సామాజిక కార్యక్రమాలు చేపడతామని అన్నారు.అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీకాంత్ రెడ్డిని, కమిటీ సభ్యులను సంఘం పెద్దలు, సభ్యులు, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం కార్యవర్గ సభ్యులు, ప్రముఖులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రగ్ విక్రేత, ఒక డ్రగ్ రవాణాదారుడు అరెస్టు

హైదరాబాద్ కమిషనరేట్ , క్రైమ్ బ్యూరో,ఆగస్టు 1 (పీపుల్స్ న్యూస్) : డ్రగ్ విక్రేత, ఒక డ్రగ్ రవాణాదారుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ. 13,24,500 విలువైన 120 గ్రాముల ఓజీ, 5 గ్రాముల కొకైన్, 27 ఎల్ఎస్‌డీ బ్లాట్లు, 2 మొబైల్ ఫోన్లు , ఒక మారుతి సుజుకి బలెనో కారు (టీజీ12–8766) ని స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, ఖచ్చితమైన సమాచారం ఆధారంగా హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ బృందం, హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి ఉమ్మడి ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో మహ్మద్ సైఫ్ (31) చార్మినార్‌లోని బాట్లీ అలవా, ఘాన్సీ బజార్ ప్రాంతంలో తల్లిదండ్రులు భార్యతో కలిసి నివసిస్తున్నాడు. విలాసవంతమైన జీవితానికి అలవాటుపడి, అక్రమంగా మత్తుపదార్థాలను కొనుగోలు చేస్తూ విక్రయాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది. అంతేకాకుండా ఇతడు స్వయంగా మద్యం, ఓజీ (హైడ్రోపోనిక్ గంజాయి), కొకైన్ , ఎల్ఎస్‌డీ బ్లాట్లను సేవించేవాడు.పరారీలో ఉన్న ముంబైకి చెందిన ఆదిత్య అనే నిందితుడి నుండి సమీర్ బాబుభాయ్ వాఖేలా ద్వారా సైఫ్ ఈ డ్రగ్స్‌ను తెప్పించుకునేవాడు. ఆ డ్రగ్స్‌ను అందుకున్న తర్వాత హైదరాబాద్‌లోని వినియోగదారులకు పంపిణీ చేసేవాడు. సమీర్ బాబుభాయ్ వాఖేలా మహారాష్ట్రలోని ముంబై నివాసి. ముంబైకి చెందిన ప్రధాన సరఫరాదారు ఆదిత్య (పరారీలో ఉన్నాడు) తరఫున ఇతడు మధ్యవర్తిగా వ్యవహరిస్తూ, ఓజీ, కొకైన్ మరియు ఎల్ఎస్‌డీ బ్లాట్లను హైదరాబాద్ తీసుకొచ్చి మహమ్మద్ సైఫ్‌కు అందజేసేవాడు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో, విశ్వసనీయ సమాచారం మేరకు జూలై 30, న ఎ-చీజ్‌బీ బృందం, హుస్సేనీఆలం పోలీసులతో కలిసి ప్రత్యేక ఆపరేషన్ చేపట్టింది. హుస్సేనీఆలం పిఎస్ పరిధిలోని ఖిల్వత్, ముర్గీ చౌక్ వద్ద సమీర్ బాబుభాయ్ వాఖేలాను అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ మరియు దేశంలోని ఇతర ప్రాంతాలకు డ్రగ్స్ సరఫరా చేసే




నెట్‌వర్క్‌ను నిర్మూలించే చర్యల్లో భాగంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు. ఈ నెట్‌వర్క్‌లోని మిగిలిన సభ్యులను గుర్తించేందుకు పోలీసులు గాలిస్తున్నారు. మత్తుపదార్థాల రవాణా, వినియోగం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీసులు కోరుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల అలవాట్లను గమనిస్తూ, డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన నష్టాల గురించి అవగాహన కల్పించాలి. అనుమానాస్పద పార్శిళ్లను స్వీకరించవద్దు. బ్యాంకు ఖాతాలు, యుపీఐ ఐడీలు , మొబైల్ నంబర్లను డ్రగ్స్ లావాదే వీలకు ఉపయోగించనివ్వవద్దు. డ్రగ్స్ విక్రయాలు, రవాణా, నిల్వ గురించి సమాచారం ఉంటే వెంటనే ఎ-చీజ్‌బీ లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వగలరు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడతాయి. ముంబైలోని ఆదిత్య నుంచి సమీర్ ద్వారా డ్రగ్స్ తెప్పించుకుని, హైదరాబాద్‌లోని తన నెట్‌వర్క్ ద్వారా సైఫ్ వినియోగదారులకు అధిక ధరలకు విక్రయించేవాడు. వచ్చిన అక్రమ సంపాదనతో విలాసవంతమైన జీవితం గడిపేవాడు. ఫోన్ సంభాషణల ద్వారానే కొనుగోలు, విక్రయాల సమన్వయం చేసుకునేవారు.

# ఎన్నికల హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

:- వీర్లపల్లి గ్రామ ప్రజలకు త్వరలో ప్లాట్లు

రామగుండం,ఆగస్టు 1 రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం వీర్లపల్లి గ్రామ ప్రజలతో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వీర్లపల్లి గ్రామ ప్రజలకు ఇచ్చిన పునరావాస హామీని తప్పకుండా నెరవేర్చుతానని చెప్పిన మాటను అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్ఎఫ్‌సీఎల్ ప్లాంట్ ప్రభావంతో వీర్లపల్లి గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, కేంద్ర



ప్రభుత్వం,ఆర్ఎఫ్‌సీఎల్ యాజమాన్యం గానీ గ్రామానికి పునరావాసం కల్పించే విషయంలో సరైన చర్యలు తీసుకోలేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్‌తో కూడా పలుమార్లు సమావేశమై వీర్లపల్లి గ్రామ ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా చర్యలు చేపట్టామని తెలిపారు.వీర్లపల్లి గ్రామంలోని 250కి పైగా కుటుంబాలకు ప్లాట్లు నిర్మించి అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.ప్లాట్ల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కూడా ఇప్పటికే పరిశీలించినట్లు తెలిపారు.త్వరలోనే నిర్మాణ ప్రక్రియ ప్రారంభించి అర్హులైన ప్రతి కుటుంబానికి ప్లాట్లు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు 21వ డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్,జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొక్కిరాల శ్రీనివాస్,వీర్లపల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పునరావాస సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మహిళలు, భద్రతకు మైలార్‌దేవ్‌పల్లి పోలీసుల అవగాహన కార్యక్రమం





హైదరాబాద్ కమిషనరేట్,క్రైమ్ బ్యూరో ,ఆగస్టు 1 (పీపుల్స్ న్యూస్) : మైలార్‌దేవ్‌పల్లిలోని 'గ్రాండ్ గార్డెన్' లో టీనేజ్ అమ్మాయిలు , మహిళల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో శనివారం మైలార్‌దేవ్‌పల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ నేతృత్వంలో పోలీస్ మహిళా సిబ్బంది , 'స్పందన' బృందం హాజరయ్యారు. సదస్సులో మహిళల భద్రత, చట్టాలు, ఆరోగ్యం పోలీస్ సేవలపై విస్తృత అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పోక్సో చట్టం–2012, బాల్యవివాహాల నిరోధక చట్టం–2006, సేఫ్ ఎ అన్‌సేఫ్ టచ్, సైబర్ నేరాలు , మానవ అక్రమ రవాణా లపై ప్రత్యేకంగా మాట్లాడారు. టీనేజ్ బాలికలకు అవసరమైన పోషకాహారం , రుతుక్రమ పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం పోలీసు శాఖ అందుబాటులో ఉంచిన అత్యవసర సేవలు, హెల్ప్‌లైన్ నంబర్లు , స్పందన టీమ్ సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్సీడబ్ల్యూ కార్యదర్శి బి. పద్మజ రమణ, సభ్యురాలు సదా లక్ష్మీ, డిసీపీఓ ప్రవీణ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సైనాథ్, పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్లు, సెక్టర్ ఆఫీసర్లు, మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ సిబ్బంది, స్పందన బృందం , పెద్ద










సంఖ్యలో విద్యార్థినులు, మహిళలు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు పేరిట నకిలీ ఉత్తర్వులు సృష్టించి మోసాలకు పాల్పడుతున్న ముఠా సభ్యుడిని అరెస్ట్

- 52 నకిలీ పత్రాలు స్వాధీనం




హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో,ఆగస్టు 1 (పీపుల్స్ న్యూస్) : డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు పేరిట నకిలీ ఉత్తర్వులు సృష్టించి మోసాలకు పాల్పడుతున్న ముఠా సభ్యుడిని హైదరాబాద్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ (జూబ్లీహిల్స్ జోన్) బృందం, మొఘల్‌పురా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వివరాల ప్రకారం.... చాంద్రాయణగుట్టలోని బార్కస్ నివాసి సయ్యద్ సల్మాన్ పదో తరగతి వరకు చదివి ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు ఆపివేశాడు. అనంతరం కొన్ని నెలలు మీసేవ కేంద్రంలో పనిచేసి, ఆ తర్వాత కిషన్‌బాగ్‌లోని అబ్రామ్ మోడల్ స్కూల్‌లో హెల్పర్‌గా చేరాడు. అక్కడ స్కూల్ ఇన్‌ఛార్జ్ ఆస్మా సుల్తానాతో పరిచయం ఏర్పడింది.తన ఆర్థిక సమస్యలను అధిగమించేందుకు, ప్రభుత్వ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇప్పిస్తానని నమ్మించి అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేయాలని పథకం వేశాడు. కలెక్టరేట్ కార్యాలయ అధికారులతో తనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, వారి ద్వారా 2 బీహెచ్కె ఇళ్లు కేటాయింపజేస్తానని ఆస్మా సుల్తానాను నమ్మించాడు. ఆమెను నమ్మించి, వివిధ విడతల్లో రూ. 1,50,000 వసూలు చేశాడు. ప్రాసెసింగ్ కోసం అవసరమని చెప్పి ఆధార్ కార్డుల జిరాక్స్ కాపీలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలను సేకరించాడు. అనంతరం ప్రభుత్వ ముద్రలతో కూడిన నకిలీ 2 బీహెచ్కె అల్లాట్‌మెంట్ ఆర్డర్ కాపీలను సృష్టించి బాధితులకు అందజేశాడు. ఇదే రీతిలో 50 మందికి పైగా అమాయకులను మోసం చేసి, రూ. లక్షల మొత్తాన్ని వసూలు చేసి తన వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నాడు. హైదరాబాద్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ (జూబ్లీహిల్స్ జోన్) బృందం, మొఘల్‌పురా పోలీసులతో కలిసి నిర్వహించిన ఉమ్మడి ఆపరేషన్‌లో ప్రభుత్వ "2 బీహెచ్కె డిగ్నిటీ హౌసింగ్ స్కీమ్" కింద ఇళ్లు ఇప్పిస్తామని చెప్పి నకిలీ కేటాయింపు పత్రాలతో అమా యకులను మోసం చేస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని, నకిలీ , ఫోర్జరీ పత్రాలు 52, మొబైల్ ఫోన్ 01జూబ్లీహిల్స్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్. యాదేందర్, సబ్-ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ జాహిద్ మరియు హైదరాబాద్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది, మొఘల్‌పురా పోలీసులతో కలిసి ఈ ఆపరేషన్ నిర్వహించి నిందితుడిని పట్టుకున్నారు.

## చిన్నారి రన్విత్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ




మునిరాబాద్ ఆగస్టు 01 యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మండలం, మునిరాబాద్ గ్రామానికి చెందిన చిన్నారి రన్విత్‌కు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం జరగనున్న పుట్టినరోజు వేడుకలకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు హాజరై చిన్నారికి ఆశీస్సులు అందించనున్నారు. ఈ సందర్భంగా వారు చిన్నారి రన్విత్ ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఎదుగుతూ విద్యాభివృద్ధిలో రాణించి, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.మునిరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నర్సి ంహులు తన కుమారుడు రన్విత్‌కు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తూ, "నా కుమారునిపై అంద రి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి. భవిష్యత్తులో మంచి పేరు, ప్రతిష్ఠలు సంపాదిస్తూ కుటుంబానికి, గ్రామానికి గర్వకారణంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణ కోసం రౌడీ షీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్




హైదరాబాద్ కమిషనరేట్,క్రైమ్ బ్యూరో ,ఆగస్టు 1 (పీపుల్స్ న్యూస్): రాబోయే వినాయక చవితి, బోనాలు పండుగల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ఇన్‌స్పెక్టర్ ఎ. సీతయ్య సమక్షంలో ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ ఎ. సీతయ్య మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతల కు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే సహించేది లేదని కఠినంగా హెచ్చరించారు. రౌడీ షీటర్లందరూ తమ పాత పద్ధతులను స్వస్తి చెప్పి, చట్టబద్ధమైన పనులు చేసుకుంటూ సన్మార్గంలో జీవించాల ని సూచించారు. ప్రతి ఒక్కరూ చట్టపరమైన పనులు చేసుకుం టూ తమ కుటుంబాలతో ప్రశాంతంగా జీవించాలన్నారు. రాత్రి వేళల్లో అనవసరంగా తిరగడం, గుంపులుగా చేరి గొడవలకు దిగడం లేదా ప్రజలను భయాందోళనలకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడితే తీవ్ర చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. పోలీసుల తనిఖీలలో భాగంగా రాత్రి సమయాల్లో అధికారులు ఇంటికి వచ్చినప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. పరిసర ప్రాంతాల్లో ఎవరైనా ఇతర ప్రాంతాల రౌడీ షీటర్లు ఆశ్రయం పొందినా లేదా అనుమానాస్పదంగా సంచరిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. బైండ్ ఓవర్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ప్రతి శనివారం నిర్వహించే పోలీస్ స్టేషన్ తనిఖీలకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. పద్ధతి మార్చుకుని సన్మార్గంలో నడిచేవారికి చట్టప్రకారం అన్ని విధాలా సహకారం ఉంటుందని, మరల నేరాలకు పాల్పడితే పిడి యాక్ట్ సహా కఠినమైన చట్టాల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## కరెంట్ షాక్ బాధితుడు,మరియు మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కేకే



రాజన్న సిరిసిల్ల జిల్లా/గంభీరావుపేట సిరిసిల్ల నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి శనివారం గంభీరావుపేట మండలంలో పర్యటించి,ఇటీవల కరెంట్ షాక్‌కు గురైన మల్యాల రాజు వీర్ ఆరోగ్య పరిస్థితిని గూర్చి తెలుసుకొని,పరామర్శించారు.అనంతరం ఇటీవల మరణించిన కోట లింగం కుమారుడు అనిల్ యాదవ్,కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పిన కేకే మహేందర్ రెడ్డి, కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.మృతుడి కుటుంబానికి ప్రగాఢసానుభూతితెలియజేస్తూ,బాధితులు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.వీరితోపాటు గంగి స్వామి,హమీద్,అక్క పెళ్లి బాలయ్య,రాఘవేందర్ రెడ్డి.వేషాల వెంకటి,పాపగారి రాజు,లింగన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులుఉన్నారు.

## జిల్లాకు విచ్చేసిన హైకోర్టు జడ్జి సూరేపల్లి నందా...!

- పోలీసుల గౌరవ వందనం స్వీకరణ...!!






జనగామ, ఆగస్టు1:శనివారం, హైకోర్టు, అడ్మినిస్ట్రేషన్, జనగామ జిల్లా పోర్ట్ ఫోలియో జడ్జ్ సురేపల్లి నందా జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు నిర్వహించిన గౌరవ వందనాన్ని...హైకోర్టు జడ్జి స్వీకరించారు.ఈ నేపథ్యంలో... పోలీసు కమిషనర్ (సీపీ) శ్వేత... జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా... జనగామ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ... మర్యాదపూర్వకంగా హైకోర్టు జడ్జిని... కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో న్యాయ శాఖ, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మల్టీ లెవల్ మార్కెటింగ్ మోసం

- పూణేలో ఇద్దరు కీలక నిర్వాహకులు అరెస్ట్,
- రూ. 28 లక్షల వసూలుపై హైదరాబాద్ ఈఓడబ్ల్యూ చర్యలు



-6:PARWINDER SINGH FINGI



A-4:PADAMATI SURENDER REDDY

హైదరాబాద్ కమిషనరేట్,క్రైమ్ బ్యూరో ,ఆగస్టు 1 (పీపుల్స్ న్యూస్): ఈ-కామర్స్ , డైరెక్ట్ సెల్లింగ్ పేరిట అమాయక ప్రజలను నమ్మించి, రూ. 28 లక్షలకు పైగా మోసానికి పాల్పడిన 'క్యునెట్ / విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్' సంస్థకు చెందిన ఇద్దరు ఇండిపెండెంట్ ప్రతినిధులను హైదరాబాద్ సిటీ పోలీస్ ఈఓడబ్ల్యూ బృందం పూణేలో అరెస్ట్ చేశారు. పోలీసుల విచారణ వివరాల ప్రకారం.. సంతోష్ నగర్‌కు చెందిన పడమటి సురేందర్ రెడ్డి (55), పశ్చిమ బెంగాల్‌కు చెందిన పర్విందర్ సింగ్(37) ఇద్దరూ పూణేలోని ప్రముఖ సంస్థలలో ఉద్యోగాలు చేస్తూ క్యునెట్ సంస్థకు ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నారు. వీరు హైదరాబాద్‌కు చెందిన గుండేటి రమాదేవి, ఆమె భర్త శ్రీనివాస్ , వారి బంధువులను అధిక సంపాదన, ఆర్థిక స్వాతంత్ర్యం వస్తుందని నమ్మించారు. పెట్టుబడికి డబ్బులు లేవని చెప్పడంతో బజాజ్ ఫైనాన్స్ ద్వారా పర్సనల్ లోన్లు ఇప్పించి, రెండు కుటుంబాల నుండి రూ. 28 లక్షలు (30,232 యూఎస్ డాలర్లు) వసూలు చేశారు. తీరా డబ్బులు చెల్లించాక ఇది ఈ-కామర్స్ కాదని, బైనరీ చైన్ మల్టీ లెవల్ మార్కెటింగ్ అని బాధితులు గ్రహించారు. తమ సభ్యత్వం రద్దు చేసుకుని డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరగా నిందితులు తప్పించుకు తిరగడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు హైదరాబాద్ ఈఓడబ్ల్యూ పోలీస్ స్టేషన్‌లో, ప్రైజ్ చిట్స్ & మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ చట్టం-1978, టీఎస్పీడిఎఫ్ఈ చట్టం-1999 కింద కేసు నమోదు చేశారు. ఈఓడబ్ల్యూ ఏసిపి వి. నరసింహారెడ్డి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్లు ఎం. రాజశేఖర్, పి. దేవా సురేష్ బృందం పూణే వెళ్లి నిందితులను అదుపులోకి తీసుకుంది. పూణే జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టి ట్రాన్సిట్ వారెంట్ ద్వారా హైదరాబాద్‌కు తరలించి, నాంపల్లి 12వ అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో ప్రవేశపెట్టారు. క్యునెట్ / విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ లేదా అలాంటి పిరమిడ్, మనీ సర్క్యులేషన్ స్కీమ్‌లలో ప్రజలెవ్వరూ పెట్టుబడులు పెట్టవద్దని హైదరాబాద్ సిటీ పోలీస్ స్పష్టం చేసింది. వస్తువులు, సేవల విక్రయాల కంటే కొత్త సభ్యులను చేర్పించడం ద్వారానే ఆదాయం వస్తుందని చెప్పే సంస్థల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇటువంటి అక్రమ పథకాల ప్రచారం లేదా వసూళ్లలో భాగస్వామ్యమైనా చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని, సమాచారం ఉన్నవారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## బోరు మోటర్ ప్రారంభం"సర్పంచి మల్లుగారి పద్మ



రాజన్న సిరిసిల్ల జిల్లా/గంభీరావుపేట ప్రజల దాహం తీర్చే లక్ష్యంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఎమ్మార్సీ బిల్డింగ్ వద్ద దాదాపు మూడు లక్షల రూపాయలతో బోరు మోటారు సర్పంచ్ మల్లు గారి పద్మ,ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి.చేతుల మీదుగా ప్రారంభించారు వారు మాట్లాడుతూగ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం మెరుగుపర్చే లక్ష్యంతో ఏర్పాటు చేసిన బోరు మోటారు ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా సర్పంచి, గ్రామంలో తాగునీటి సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు గ్రామపంచాయతీ కృషి చేస్తుందని తెలిపారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి,వార్డ్ మెంబర్లు,రెడ్డి మల్ల రాజన్నర్సు, సుంకరి ప్రశాంత్,దేవసాని కృష్ణ,గ్యార దేవరాజు,ఎగదండి అర్జున్,ఎగదండి స్వామి,వార్డెన్ వార్డెన్ గాదం భూదేవి,ఏఎన్ఎంలు విజయ,ఆశాలు జ్యోతి.లహరి.రాణి.విజయ.ప్రజాప్రతినిధులు పెద్దలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి:



**చిట్యాల, ఆగస్టు 1**
చిట్యాల మండలంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని మండల ప్రత్యేకాధికారి వి. వినోద్ కుమార్ శనివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. మండలంలోని గుండ్రంపల్లి, వెలిమినేడు, పెద్దకాపర్తి గ్రామపంచాయతీల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి నిర్మాణ పనుల వేగం, నాణ్యతపై ఆరా తీశారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను కూడా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించి మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జె. పాండు, ఎంపీఓ ఎ. కొటేష్, గుండ్రంపల్లి సర్పంచ్ బత్తుల లక్ష్మీ ప్రసన్న, వెలిమినేడు సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి, పెద్ద కాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం, పంచాయతీ కార్యదర్శులు లింగస్వామి, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష:



**చిట్యాల, ఆగస్టు 1**
చిట్యాల మండలం వెలిమినేడు సెక్టార్ పరిధిలోని పెద్దకాపర్తి గ్రామంలో తల్లిపాల వారోత్సవాల ప్రారంభ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ మునుగోడు ప్రాజెక్ట్ సిడిపిఓ లావణ్య కుమారి సెక్టార్ సూపర్ వైజర్ నాగమణి హాజరై, తల్లిపాల ప్రాముఖ్యతను మహిళలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ లావణ్య మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని సూచించారు. ముర్రుపాలలో ఉండే వ్యాధినిరోధక శక్తులు నవజాత శిశువును వివిధ రోగాల నుండి కాపాడుతాయని తెలిపారు. బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించాలని అధికారులు స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, ఆయాలు మరియు ఇతర గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఉరుమడ్ల ప్రాథమిక పాఠశాల లో ఘనంగా గోరింటాకు వేడుకలు:



**చిట్యాల, ఆగస్టు 1**
చిట్యాల మండలంలోని ఉరుమడ్ల మండల ప్రాథమిక పాఠశాలలో శనివారం గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న మాట్లాడుతూ నేటితరం పిల్లలు, యువకులు మన పురాతన ఆచారాలు, సంప్రదాయాలను పాటిస్తూ ముందుకు సాగాలని హెచ్ఎం సూచించారు. ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం గౌరీదేవి అనుగ్రహానికి, సౌభాగ్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. వర్షాకాలంలో వచ్చే ఇన్ఫెక్షన్లను అరికట్టడానికి, శరీరంలోని వేడిని తగ్గించడానికి గోరింటాకు అద్భుతమైన సహజ సిద్ధమైన ఔషధంగా పనిచేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పట్ల మౌనిక జనార్దన్, ఉపాధ్యాయులు యాదయ్య, శిరీష, భవానిలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు కలగకుండా వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగిసేలా చూడాలి





**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో,ఆగస్టు 1 (పీపుల్స్ న్యూస్) :**
భక్తులకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగిసేలా చూడాలని హైదరాబాద్ ట్రాఫిక్–× డిసిపి అవినాష్ కుమార్ అధికారులకు సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి. జోయల్ డేవిస్, ఐపిఎస్ ఆదేశాల మేరకు, సికింద్రాబాద్‌లో ఆగస్టు 02 నుండి 04 వరకు జరగనున్న ప్రసిద్ధ శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర బందోబస్తు విధుల్లో పాల్గొంటున్న ట్రాఫిక్ పోలీస్ అధికారులకు , సిబ్బందికి హైదరాబాద్ ట్రాఫిక్–× డిసిపి అవినాష్ కుమార్, అధ్యక్షతన శనివారం సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో డిసిపి వారితో పాటు వేదికపై అడిషనల్ డిసిపి, ట్రాఫిక్–× ఎ. రాములు, ట్రాఫిక్ సికింద్రాబాద్ జోన్ ఏసిపి ఎ. శ్రీనివాస్ , ఖైరతాబాద్ జోన్ ట్రాఫిక్ ఏసిపి ఎస్. మోహన్ కుమార్, ట్రాఫిక్ అడ్మిన్ ఏసిపి జి. లక్ష్మణ్, మహంకాళి ట్రాఫిక్ పీఎస్ ఎస్‌హెచ్‌ఓ సిహెచ్. శోభన్ బాబు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో ట్రాఫిక్ డిసిపి అవినాశ్ కుమార్ మాట్లాడుతూ సికిందరాబాదు ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర నేపథ్యంలో సిబ్బందికి తగు సూచనలు ఇచ్చిన తరువాత స్థానిక ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లతో జాతర పరిసర ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు ఇచ్చినారు. జాతర జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా ముందస్తుగా రూపొందించిన ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. భక్తుల రద్దీని నియంత్రించడంలో మరియు పార్కింగ్ స్థలాల వద్ద వాహనాలను క్రమబద్ధీకరించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. లా అండ్ ఆర్డర్ పోలీసులు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలన్నారు. జాతరకు వచ్చే భక్తులు, వాహనదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారికి అవసరమైన సహాయ సహకారాలు తక్షణమే అందించాలన్నారు. ప్రజా సౌకర్యం , భద్రతే ధ్యేయంగా ప్రతి ఒక్క అధికారి అప్రమత్తంగా విధి నిర్వహణలో నిమగ్నం కావాలని డిసిపి పిలుపునిచ్చారు.







# నాలాలో గల్లంతు అయిన బాలయ్య కుటుంబానికి బి.ఆర్.ఎస్ పార్టీ 50 వేలు ఆర్థిక సహాయం

- **గాలింపు చర్యలు నత్తనడకన నడుస్తున్నాయి ఉధృతం చేయాలి**
- **శేరిలింగంపల్లి బి.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్..**





**శేరిలింగంపల్లి,ఆగస్టు 1 (పీపుల్స్ న్యూస్) :**
శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ నాలాలో గల్లంతైన బాలయ్య పేద కుటుంబ సభ్యులకు తాత్కాలిక ఉపశమనం కోసం శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ తరుపున 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ నాలాలో గల్లంతు అయిన వ్యక్తి జాడ 5 రోజులు అయిన తెలియలేదన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం. ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం లోపం కనిపిస్తుందన్నారు. వెంటనే చొరవ తీసుకొని గల్లంతు అయిన వ్యక్తి ఆచూకీ కనుకొనడం,పేద కుటుంభంను ఆదుకోవాలని శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు,మహిళ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమూల్యమైన వరం

**- ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు**




**రాజన్న సిరిసిల్ల జిల్లా/గంభీరావుపేట**
గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామపంచాయతీలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ విమలా శంకర్ రెడ్డి.ముఖ్యఅతిథిగా హాజరైనారు కార్యక్రమంలో తల్లులను ఉద్దేశించి ఇప్పటి బాలురే రేపటి భావి పౌరులు కావున అధికారులు చెప్పిన సూచనలు పాటించి బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు,6నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని అలాగే అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జి కళావతి.తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లిపాల వలన కలిగే లాభాలు తల్లిపాలు ఇవ్వకుండా పోత పాలు పట్టడం వలన కలిగే నష్టాల గురించి వివరించారు బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టాలని పాలు త్రాగడం వలన రాబోయే రోజుల్లో ఎలాంటి వ్యాధి బారిన పడకుండా కాపాడుతుందని బిడ్డ పుట్టిన వెంటనే పాలు పట్టడం వలన ప్రేగులలో పేరుకుపోయిన మకిలి బయటకు వస్తుందని అలాగే ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టాలని ఆరు నెలలు నిండిన తర్వాత తల్లిపాలతో పాటుగా అనుబంధ పోషక ఆహారం అందించాలని తల్లిపాలు తాగడం వలన తల్లీబిడ్డల మధ్య అనుబంధం పెరుగుతుందని బిడ్డ యొక్క మేదో శక్తి చురుకుగా ఉంటుందని తల్లికి రొమ్ము క్యాన్సర్ గాని గర్భాశయ క్యాన్స ర్ లాంటివి రాకుండా ఉంటాయని తెలియజేశారు కార్యక్రమంలో కార్యక్రమంలో సర్పంచ్ విమల శంకర్ రెడ్డి.అంగన్వాడి సూపర్వైజర్ జి.కళావతి ఏఎన్ఎం ప్రవీణ,రాణి,అంగన్వాడీ టీచర్స్ మంగమ్మ,సిద్దేశ్వరి.ఆశాలు సుమలత,జ్యోతి.మరియు తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రధాని మోదీ సభ విజయవంతం చేసినందుకు అభినందనలు

- పీఎం, సీఎంతో వేదిక పంచుకున్నందుకు ఆనందం
- ఇన్‌చార్జ్ మంత్రులు, అధికారులు, ప్రజలు, మీడియాకు కృతజ్ఞతలు
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్




**విజయనగరం, ఆగస్టు 1 :** ఎంతో కాలంగా ఉద్విగ్నంగా ఎదురుచూసిన శ్రీ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ హరిత విమానాశ్రయం ప్రారంభ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి మోదీ గారి సభను విజయవంతం చేసినందుకు ఉత్తరాంధ్ర ప్రజానికానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం అశేష ప్రజానీకం హర్షధ్వానాల మధ్య ఉత్తరాంధ్రను ఉత్తమాంధ్రగా మార్చే అల్లూరి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి మోడీ గారు, గవర్నర్ అబ్దుల్ నజీర్ గారు, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు గారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు, కేంద్ర పౌరవిమానయాన శాఖా మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు గారు, యువనాయకులు నారా లోకేష్ గార్ల ఆధ్వర్యంలో ప్రారంభించడం.. ఈ ప్రాంత భవిష్యత్తు అభివృద్ధికి పునాదులు వేసినట్లైందని మంత్రి తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా సుందరంగా విమానాశ్రయం నిర్మించిన ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ, జీఎంఆర్ అధినేత గ్రంధి మల్లికార్జునరావు గారికి, అలాగే విమానాశ్రయానికి శ్రీకారం చుట్టిన అశోక్ గజపతిరాజు గారికి, ఈ ప్రాంత అభివృద్ధి కోసం భూములు త్యాగం చేసిన రైతన్నలకు ఈ ప్రాంత ప్రజలు ఎల్లప్పుడు రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర నలుమూలల నుంచి స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని... అలాగే ప్రధానమంత్రి గారికి స్వాగతం పలకడానికి విచ్చేసిన గిన్నీస్ బుక్ రికార్డుల్లోకి ఎక్కిన ఉత్తరాంధ్ర ఐకాన్ కళ అయిన గిరిజన థింసా నృత్య కళాకారులకు, గురువులకు, ప్రజలను ఉత్తేజపరచడానికి తప్పెట గుళ్ళు, కూచిపూడి భరతనాట్యం, జానపద గేయాలు, గరగ నృత్యం చేసిన కళాకారులకు కూడా మంత్రి అభినందనలు తెలిపారు. గత పది రోజులుగా విమానాశ్రయ ప్రారంభోత్సవం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు సూచనల మేరకు ఏర్పాట్లు పర్యవేక్షించిన ఇన్‌చార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, కూటమి పార్టీల నాయకులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో చాకచక్యంగా విధులు నిర్వహించిన అధికారులు అందరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. బహిరంగ సభకు స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజానీకానికి చేయూతగా నిలిచి, సమస్త ఏర్పాట్లు దగ్గరుండి నిర్వహించి, ముఖ్యంగా పగడ్బందీగా భోజన ఏర్పాట్లు చేసిన కూటమి నాయకులకు, అలాగే ఉత్తరాంధ్ర ఖ్యాతిని దశదిశలా చాటిచెప్పిన స్థానిక, జాతీయ, అంతర్జాతీయ మీడియా, పత్రికా మిత్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రధానితో వేదిక పంచుకోవడం ఆనందంగా ఉంది. ఉత్తరాంధ్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన విమానాశ్రయ ప్రారంభవేదికలో మహామహులైన ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితో కలిసి వేదిక పంచుకోవడం చాలా ఆనందాన్ని కలిగించిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. తనకు అంతటి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి ఉత్తరాంధ్ర ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**రామగుండం,ఆగస్టు 1**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్‌లో స్ప్రెక్ట్రా స్కూల్ సమీపంలో రూ. 60 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన రహదారులు,డ్రైనేజీలు, తాగునీటి వంటి అన్ని మౌలిక సదుపాయాలను అందిస్తామని తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ ఉండదని,ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్,4వ డివిజన్ కార్పొరేటర్ కంకణాల మౌనిక రాజు, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు,కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# షీ టీమ్ అవగాహన సదస్సు



**రామగుండం,ఆగస్టు 1**
రామగుండం సిపి ఆదేశాల మేరకు పెద్దపెల్లి షీ టీమ్ గోదావరిఖని,అడ్డగుంటపల్లి లోని కాకతీయ జూనియర్ కాలేజీ విద్యార్థులకు షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ఐ లావణ్య మాట్లాడుతూ విద్యార్థుల ఎలా ఉండాలి,పోక్సో యాక్ట్ గురించి, సోషల్ మీడియా ప్రభావం పిల్లలపై ఎలా ఉంది, విద్యార్థుల ప్రవర్తన నియామవళి గురించి తెలిపారు. మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ గురించి తెలిపారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్,ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిఘా ఉంటుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు,విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100/112 నంబర్ కు డయల్ చేయాలని,అలాగే ఆన్లైన్ మోసాలకు గురైతే 1930 కి ఫోన్ చేయాలనీ,మహిళలకు ప్రయాణ సమయంలో ట్రావెలింగ్ సేఫ్టీ అప్ ౧– సేఫ్ యాప్ వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపేందర్,ఉపాధ్యాయులు మరియు షీ టీమ్ సభ్యులు,సురేష్,మౌనిక, స్నేహలత పాల్గొన్నారు.

# భోజన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి కొండపల్లి

- స్వయంగా కార్యకర్తలకు భోజనాలు వడ్డించిన మంత్రి





**విజయనగరం, ఆగస్టు 1 :** ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారి సభకు విచ్చేసిన గజపతినగరం నియోజకవర్గ ప్రజలకు ఏర్పాటు చేసిన భోజనాల స్థలాలను రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పరిశీలించారు. శనివారం ప్రధానమంత్రి సభ పూర్తయిన అనంతరం మంత్రి నేరుగా కేవీఆర్ శ్రీ గోల్డెన్ సిటీ, కేవీఆర్ శర్వాణ్ నివాస్ ఎస్టేట్‌లకు వెళ్లి అక్కడ స్వయంగా మంత్రి ప్రజలకు భోజనాలు వడ్డించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ముచ్చటించడంతో పాటు సభ విజయవంతం చేసినందుకు నియోజకవర్గ కూటమి నాయకులు, ప్రజలను అభినందించారు. గత వారం రోజులుగా కూటమి పార్టీల నాయకులు ఎంతో కష్టపడి ఈ సభ విజయవంతం కావడానికి కృషి చేశారంటూ మంత్రి వారిని కొనియాడారు. పండుగలా ఎంతో కోలాహలంగా సాగిన ఎయిర్‌పోర్ట్ ప్రారంభ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని వేకువ ఝామునే బయలుదేరి మహిళలు, యువకులు అత్యంత ఉత్సాహంగా పాల్గొనడం ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రజలకు ఉన్న మక్కువను తెలియజేస్తోందన్నారు. ఉత్తరాంధ్రలోని సాధారణ ప్రజలు సైతం విమానాశ్రయంతో పాటు పలు పరిశ్రమలు ఉత్తరాంధ్రకు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేయడం తనకు ఆనందాన్నిస్తోందని మంత్రి తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు గూగుల్ డేటా సెంటర్, ఆర్సెలర్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్, జిందాల్ లాంటి ఎన్నో సంస్థలను ఈ ప్రాంతంలో వచ్చేలా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ కూడా భరోసాగా నిలిచి మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడం కోసం సహకరించాలని ప్రజలను మంత్రి కొండపల్లి కోరారు.

# తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా

- డాక్టర్ మానికేశ్వర్ రెడ్డి
- పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు ఇవ్వండి.
- రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు బంక కళావతి




**రామగుండం,ఆగస్టు 1**
ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శనివారం ఆగస్టు 1 నుండి 7వరకు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా శనివారం రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తల్లిపాల విశిష్టతపై శనివారం మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తల్లి బిడ్డకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు బంక కళావతి, సెక్రెటరీ కంజాపురం జయప్రద, ట్రెజరర్ వడ్లకొండ ఉమారాణి అధ్యక్షతన లక్ష్మీపూర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ మానికేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిపాలు – బిడ్డకు మొదటి టీకా వంటిదని,పుట్టిన గంటలోపు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. తల్లి, బిడ్డ ఆరోగ్యానికి మురుపాలు పునాది లాంటివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ తానిపర్తి విజయలక్ష్మి,సీనియర్ లయన్ సభ్యులు మేడిశెట్టి గంగాధర్,గోవర్ధన్ రెడ్డి,ఆరోగ్య కేంద్రం ఇంచార్జ్ పారిజాతం పాల్గొన్నారు.

# పేదల సామాజిక భద్రతకు ఎన్‌టీఆర్ భరోసా

- అర్హుల ఇంటికే ప్రభుత్వ సంక్షేమ ఫలాలు
- జిల్లాలో 2,24,793 మంది లబ్ధిదారులకు రూ. 98.12 కోట్లు
- పెన్షన్ల పంపిణీలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు







**ఎన్‌టీఆర్ జిల్లా/విజయవాడతేదీ: ఆగస్టు 01, 2026**
స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు అనుగుణంగా పేదలకు సామాజిక భద్రత కల్పించేందుకు ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల ఫలాలను అర్హుల ఇంటివద్దకే అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు అన్నారు. శనివారం ఆటోనగర్ సమీపంలోని జేడీ నగర్‌లో జరిగిన ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు పాల్గొన్నారు. లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంక్షేమ పథకం అమల్లో అత్యంత పారదర్శకత, జవాబుదారీతనానికి ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో 2,24,793 మంది లబ్ధిదారులకు రూ. 98.12 కోట్లు మేర పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, ఇతర లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది ఇంటిదగ్గరే పెన్షన్లు అందిస్తున్నట్లు వివరించారు. పంపిణీ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్నామ్నాయ పంటలు వేసుకోవాలి : ఏవో పద్మజ

**రాజాపేట ఆగస్టు**
ఎల్ నినో ప్రభావం వల్ల తీవ్ర వర్షాభావం నెలకొనడంతో రైతులు వరిసేద్యం చేసి నష్టపోవద్దని ప్రత్నామ్యాయ తక్కువ నీరు అవసరమయ్యే పంటలు వేసుకోవాలని వ్యవసాయ అధికారిని పద్మజ కోరారు. రాజాపేట మండలం బొందుగుల క్లస్టర్ పరిధిలో రైతులు ప్రజలతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ నమిల మహేందర్ గౌడ్, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్ లు మాట్లాడుతూ కందులు పెసర మినుములు జొన్నలు సజ్జలు కూరగాయ పంటలు వేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని పొలాల వద్ద ఊట కుంటలు ఏర్పాటు చేసుకోవాలని నీటిని వృధా చేయొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పయ్యావుల ఎల్లయ్య, ఉపసర్పంచ్ అభిద్, సెక్రటరి శ్రీనివాస్, డైరెక్టర్ లు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి:



**చిట్యాల, ఆగస్టు 1**
చిట్యాల మండలంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని మండల ప్రత్యేకాధికారి వి. వినోద్ కుమార్ శనివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. మండలంలోని గుండ్రంపల్లి, వెలిమినేడు, పెద్దకాపర్తి గ్రామపంచాయతీల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి నిర్మాణ పనుల వేగం, నాణ్యతపై ఆరా తీశారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను కూడా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించి మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జె. పాండు, ఎంపీఓ ఎ. కొటేష్, గుండ్రంపల్లి సర్పంచ్ బత్తుల లక్ష్మీ ప్రసన్న, వెలిమినేడు సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి, పెద్ద కాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం, పంచాయతీ కార్యదర్శులు లింగస్వామి, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష:



**చిట్యాల, ఆగస్టు 1**
చిట్యాల మండలం వెలిమినేడు సెక్టార్ పరిధిలోని పెద్దకాపర్తి గ్రామంలో తల్లిపాల వారోత్సవాల ప్రారంభ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ మునుగోడు ప్రాజెక్ట్ సిడిపిఓ లావణ్య కుమారి సెక్టార్ సూపర్ వైజర్ నాగమణి హాజరై, తల్లిపాల ప్రాముఖ్యతను మహిళలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ లావణ్య మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని సూచించారు.ముర్రుపాలలో ఉండే వ్యాధినిరోధక శక్తులు నవజాత శిశువును వివిధ రోగాల నుండి కాపాడుతాయని తెలిపారు. బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించాలని అధికారులు స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, ఆయాలు మరియు ఇతర గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఉరుమడ్ల ప్రాథమిక పాఠశాల లో ఘనంగా గోరింటాకు వేడుకలు:



**చిట్యాల, ఆగస్టు 1**
చిట్యాల మండలంలోని ఉరుమడ్ల మండల ప్రాథమిక పాఠశాలలో శనివారం గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న మాట్లాడుతూ నేటితరం పిల్లలు, యువకులు మన పురాతన ఆచారాలు, సంప్రదాయాలను పాటిస్తూ ముందుకు సాగాలని హెచ్ఎం సూచించారు. ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం గౌరీదేవి అనుగ్రహానికి, సౌభాగ్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. వర్షాకాలంలో వచ్చే ఇన్ఫెక్షన్లను అరికట్టడానికి, శరీరంలోని వేడిని తగ్గించడానికి గోరింటాకు అద్భుతమైన సహజ సిద్ధమైన ఔషధంగా పనిచేస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పట్ల మౌనిక జనార్దన్, ఉపాధ్యాయులు యాదయ్య, శిరీష, భవానిలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# పోషకాహార రంగం.. ఉపాధికి స్వర్ణద్వారం

**- మహిళల ఆర్థిక సాధికారతకు వినూత్న మార్గాలు**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**ఎన్టీఆర్ జిల్లా/ఇబ్రహీంపట్నంతేదీ: ఆగస్టు 01, 2026**
పోషకాహార ఉత్పత్తులు, విలువ ఆధారిత ఆహార పదార్థాల తయారీ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ వంటి రంగాల్లో మహిళలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, మహిళల ఆర్థిక సాధికారతకు వీటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఎన్టీఆర్ జిల్లా-రైజ్.. నేటివ్ టేబుల్, ఫిక్కీ ఎఫ్ఎల్వో విజయవాడ సంస్థల భాగస్వామ్యంతో ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి రైజ్ కేంద్రంలో శనివారం స్వయం సహాయక సంఘ మహిళలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరిగింది. పోషకాలు మెండుగా ఉండే బ్రౌన్ గుడ్ల ఉత్పత్తి విధివిధానాలపై అవగాహన కల్పించారు. సహజ సిద్ధమైన పద్ధతుల్లో కోళ్ల పెంపకం చేపట్టడం, పోషకాలతో కూడిన గుడ్ల ఉత్పత్తి, మార్కెటింగ్ అంశాలను వివరించారు. యాంటీబయోటిక్స్ను ఉపయోగించకుండా కేవలం సహజమైన మేత, ఉన్నతమైన పోషకాలతో కోళ్లను ఎలా పెంచాలో వివరించారు. ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు, రోగనిరోధక శక్తిని పెంచే పోషకాలకు నెలవైన గుడ్ల ఉత్పత్తికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సహజసిద్ధంగా పండించే ధాన్యాలు, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, పండ్లు, కూరగాయలు, విలువ ఆధారిత ఆహార ఉత్పత్తులు శరీరానికి అవసరమైన పోషకాలను సమృద్ధిగా అందించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచుతాయని పేర్కొన్నారు. ఇదే సమయంలో పోషకాహారానికి పెద్ద అండ అయిన గుడ్లను సమృద్ధిగా విటమిన్ డి, బీ12తో మరింత పోషకాల గనిగా మార్చేందుకు నేటివ్ టేబుల్ కృషిచేస్తోందన్నారు. సహజ ఆహార ఉత్పత్తులతో సుస్థిర ఆదాయం సమకూరడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతమవుతుందన్నారు. నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేసి మార్కెట్కు అందించడం ద్వారా మహిళలు విజయ వంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగవచ్చని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచా రరావు, సుమబిందు అట్లూరి (ప్రమాణ్ పౌల్ట్రీస్), నేటివ్ టేబుల్ మేనేజింగ్ పార్టనర్ చరిత మూల్పూరి తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ శుభవార్త.. పంటల బీమా నమోదు గడువు ఆగస్టు 15 వరకు పొడిగింపు

**-- మాజీ మంత్రి, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం**





**జగ్గయ్యపేట, ఆగస్టు 1:** ఖరీఫ్--2026 సీజన్కు సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్బీవై) కింద వరి మినహా అన్ని నోటిఫై చేసిన పంటలకు పంటల బీమా నమోదు గడువును ఆగస్టు 15 వరకు పొడిగించడం రైతులకు ఎంతో ఊరటనిచ్చే నిర్ణయమని మాజీ మంత్రి, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు) చైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు.శనివారం జగ్గయ్యపేటలోని కృష్ణ సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని పనిచేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో కేంద్ర వ్యవసాయ శాఖ, బీమా సంస్థలతో సమన్వయం చేసి రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని గడువును పొడిగించడం రైతాంగంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో రైతులు పంటల బీమాను తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పంటల బీమా రైతుకు ఒక భద్రతా కవచం లాంటిదని, అనుకోని పరిస్థితుల్లో పంట నష్టపోయినా రైతు కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని వివరించారు.రుణగ్రహీతలు, రుణేతర రైతులు అనే తేడా లేకుండా ప్రతి అర్హ రైతు సాగు చేసిన ప్రతి ఎకరానికి ఆగస్టు 15లోపు పంటల బీమా నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బ్యాంకు రైతులకు అండగా ఉంటుందికృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకుతో అనుబంధంగా ఉన్న రైతులందరూ మా బ్యాంకు 59 శాఖలు, 425 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (ప్యాక్స్) ద్వారా పంటల బీమా నమోదు చేసుకోవచ్చని నెట్టెం రఘురాం తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బీమా నమోదు ప్రక్రియలో అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు ఖణజజ బ్యాంకు యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని చెప్పారు.బ్యాంకు శాఖల మేనేజర్లు, సిబ్బంది,ప్యాక్స్ సీఈఓలు ప్రతి గ్రామంలో రైతులను చైతన్యపరిచి, ఒక్క అర్హ రైతు కూడా పంటల బీమాకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. రైతులకు దరఖాస్తు నమోదు, అవసరమైన పత్రాల పరిశీలన, సాంకేతిక సహాయం తదితర సేవలను బ్యాంకు ద్వారా అందిస్తామని తెలిపారు.రైతులు బ్యాంకులు, ప్యాక్స్, కామన్ సర్వీస్ సెంటర్లు (జుజలు), రైతు సేవా కేంద్రాలు, చీజ×ా మొబైల్ యాప్ లేదా వ్యవసాయ శాఖ అధికారుల సహాయంతో పంటల బీమా నమోదు పూర్తి చేసుకోవచ్చని చెప్పారు.చివరి రోజు వరకు వేచి ఉండకుండా ముందుగానే నమోదు చేసుకోవాలని సూచిస్తూ, పంటల బీమా నమోదు చేయని రైతులు ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం సంభవించినప్పుడు ప్రభుత్వ పరిరక్షణను కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు.రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమని, రైతుల ప్రయోజనాల విషయంలో కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ అవసరమైన ప్రతి నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంటోందని నెట్టెం రఘురాం పేర్కొన్నారు.చివరిగా, కృష్ణా జిల్లా రైతులందరూ ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆగస్టు 15లోపు తప్పనిసరిగా పంటల బీమా నమోదు పూర్తి చేసుకోవాలని, ఏ సందేహాలున్నా సమీపంలోని ఖణజజ బ్యాంకు శాఖ లేదా ప్యాక్స్ను సంప్రదించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోచంపల్లి సొసైటీ అధ్యక్షుడు ముల్లంగి రామకృష్ణారెడ్డి గౌరవరం సొసైటీ అధ్యక్షుడు కట్టా వెంకట నరసింహారావు కృష్ణ ఫార్మా సొసైటీ అధ్యక్షుడు యానాల గోపీచంద్ పెనుగంచిప్రోలు సొసైటీ ప్రెసిడెంట్ కర్ల వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు

# సప్తసింధు 2026-సృజనాత్మక సంగమం

**- సంస్కృతి, వారసత్వం, వాస్తుశిల్పం.. ఒకే వేదికపైకి**
**- వారసత్వ పరిరక్షణలో యువతదే కీలక పాత్ర**
**- ఆధునిక ఆవిష్కరణలతో అనుసంధానిస్తూ ముందడుగు వేయాలి**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**







**ఎన్టీఆర్ జిల్లా/విజయవాడతేదీ: ఆగస్టు 01, 2026**
భారతీయ సంస్కృతి, వారసత్వం, వాస్తుశిల్ప సంపద పరిరక్షణతో పాటు వాటిని భావితరాలకు చేరవేయడంలో యువతదే కీలక పాత్ర అని.. ఇందుకు దేశ చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని ఆధునిక ఆవిష్కరణలతో అనుసంధానిస్తూ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతపై ఉందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఏఈ ఫౌండేషన్.. , స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (విజయవాడ), విశ్వ బంధు ట్రస్ట్, ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్ (ఐజీఎన్సీఏ) సంయుక్త భాగస్వామ్యంతో శనివారం విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (ఎస్పీఏ)లో సప్త సింధు--2026: అమరావతి ఎడిషన్ ప్రారంభమైంది. సప్త నదుల విశిష్టత స్ఫూర్తితో దేశంలోని వివిధ ప్రాంతాల విద్యార్థులు, అధ్యాపకులు, వాస్తుశిల్పులు, కళాకారులు, పరిశోధకులు, సాంస్కృతిక రంగ నిపుణులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి నవ ఆలోచనల మేధోమథనం, సృజనాత్మకత, వారసత్వ పరిరక్షణకు ప్రోత్సాహం ఇవ్వడం లక్ష్యంగా ఈ కార్యక్రమం రెండు రోజుల పాటు జరగనుంది. యువత సృజనాత్మకతను ప్రోత్సహించే ప్రత్యేక కార్యక్రమాలు, టెంపుల్ ఆర్కిటెక్చర్ పోటీలకు ఇది వేదికగా నిలిచింది. ఏఈ ఫౌండేషన్ డైరెక్టర్ సంగీత మిశ్రా, ఎస్పీఏ (విజయవాడ) డైరెక్టర్ డా. రమేష్ శ్రీకొండ, విశ్వబంధు ట్రస్ట్ ఫౌండర్ యమునా పాఠక్, ఐజీఎన్సీఏ రీజనల్ సెంటర్ - తిరుపతి రీజనల్ డైరెక్టర్ డా. కేటీవీ రాఘవన్ తదితరుల భాగస్వామ్యంతో జరుగుతున్న ఈ కార్యక్రమం యువత సృజనకు కొత్త ఊపు తెచ్చింది. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ప్రత్యేక అతిథిగా హాజరై విద్యార్థుల ఆర్కిటెక్చర్ కళా వైభవానికి ప్రతికలుగా నిలిచిన డిజైన్లను పరిశీలించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువ వాస్తుశిల్పులు, అధ్యాపకులు, కళాకారులు, పరిశోధకులు పరస్పర అనుభవాలను పంచుకోవడం ద్వారా కొత్త ఆలోచనలు, సృజనాత్మక దృక్పథాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. వాస్తుశిల్పం, వారసత్వ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి వంటి అంశాల్లో యువత సృజనాత్మకత దేశ భవిష్యత్తుకు దోహదపడుతుందని చెప్పారు. సప్త సింధు--2026.. కేవలం ఒక సదస్సు మాత్రమే కాదని, భారతీయ సంస్కృతి, వారసత్వం, వాస్తుశిల్పం, విద్య, యువత సృజనాత్మకతను ఒకే వేదికపైకి తీస కువచ్చే ఓ గొప్ప వేదిక అని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.(సమాచార, పౌర సంబంధాల శాఖ, ఎన్టీఆర్ జిల్లా జారీ)

# ప్రధాన జిల్లా న్యాయమూర్తిగా తప్పుడు గుర్తింపుతో సైబర్ మోసానికి యత్నంలి

**మచిలీపట్నం, 01.08.2026:**కృష్ణా జిల్లా న్యాయవ్యవస్థలో గౌరవనీయులైన ప్రధాన జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి, కృష్ణా, మచిలీపట్నం వారి పేరుతో తప్పుడు గుర్తింపును సృష్టించి సైబర్ మోసానికి పాల్పడేందుకు జరిగిన ప్రయత్నంపై జిల్లా న్యాయవ్యవస్థ ప్రజలను అప్రమత్తం చేసింది.
01.08.2026న కొంతమంది న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బందికి గుర్తు తెలియని వ్యక్తి వాట్సాప్ ద్వారా సందేశాలు పంపి, గౌరవనీయులైన ప్రధాన జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి వారి ఫోటోను వాట్సాప్ డిస్ప్లే పిక్చర్గా ఉపయోగించి, తానే గౌరవనీయులైన న్యాయమూర్తినని తప్పుడు విధంగా పరిచయం చేసుకున్నాడు. అనంతరం, సదరు వ్యక్తి బ్యాంకు ఖాతాలోకి నగదు బదిలీ చేయాలని సందేశం ద్వారా కోరాడు.ఈ విషయంపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని, సైబర్ క్రైమ్ అధికారుల సమన్వయంతో దర్యాప్తు చేపట్టవలసిందిగా కోరుతూ మచిలీపట్నంలోని చిలకలపూడి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వారికి ఫిర్యాదు చేయబడింది.ఏ న్యాయమూర్తి గానీ, న్యాయాధికారి గానీ వాట్సాప్ లేదా ఇతర అనధికారిక కమ్యూనికేషన్ ద్వారా నగదు బదిలీ చేయాలని కోరరని జిల్లా న్యాయవ్యవస్థ ప్రజలకు స్పష్టం చేస్తోంది.కావున, ప్రజలు ఇటువంటి అనుమానాస్పద సందేశాలకు స్పందించకుండా, ఎటువంటి నగదును బదిలీ చేయకుండా, ఓటీపీలు, ప్×చీలు, పాస్వర్డ్లు లేదా బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించకుండాలి అప్రమత్తంగా ఉండాలని సూచించడమైనది.ఇటువంటి అనుమానాస్పద సందేశాలు లేదా కమ్యూనికేషన్లు అందినట్లయితే, వాటిని వెంటనే పోలీసు లేదా సైబర్ క్రైమ్ అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేయడమైనది.

# నా అటిట్యూడ్ వల్లే జట్టులో చోటు కోల్పోయా....

**ఎప్పుడూ కెప్టెన్సీ కోసం ఆడలేదు..**

**ఓ ఇంటర్వ్యూలో హార్దిక్ పాండ్యా ఆసక్తికర వ్యాఖ్యలు**



కెరీర్ ప్రారంభంలో తన ఆట కంటే అటిట్యూడ్ నచ్చకనే జట్టు నుంచి తప్పించేవారని హార్దిక్ పాండ్యా తెలిపాడు. అప్పుడు తనకు ఈ విషయం తెలిసేది కాదని చెప్పుకొచ్చాడు. గాయంతో భారత జట్టుకు దూరమైన హార్దిక్ పాండ్యా.. బెంగళూరులోని బీసీసీఐ సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో రిహాబిలిటేషన్ తీసుకుంటున్నాడు. టీమిండియా తదుపరి వైట్ బాల్ సిరీస్‌లు ఆడేందుకు సిద్ధమవుతున్నాడు.తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హార్దిక్ పాండ్యా తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాను ఎప్పుడూ కెప్టెన్సీ కోసం ఆడలేదని, జట్టు కోసమే ఆడానని తెలిపాడు. 'సారథ్యం విషయానికి వస్తే.. నాకు నేను ఎప్పుడూ సందేహించలేదు. ఎందుకంటే నేను ఎప్పుడు పదవులు కోసమో లేక నా మాట నెగ్గించుకోవడానికో ఆడను. నేను కెప్టెన్ కాకపోయినా జట్టులో నాయకుడిలాంటి వాడినని భావిస్తాను. జట్టులో నాది ఒక ప్రత్యేకమైన, ప్రభావవంతమైన పాత్ర అని నాకు తెలుసు. నేను చెప్పే మాటలను జట్టులో 11 మంది ఆటగాళ్లు వింటారు.నాయకుడిగా ఉండటానికి కెప్టెనే కానవసరం లేదనేది నా నమ్మకం. ఒక ఆటగాడిగా కూడా నాయకుడిగా ఉండవచ్చు. నేను చాలా అదృష్టవంతుడిని, కృతజ్ఞుడిని అని భావిస్తున్నా. నేను కెప్టెన్సీ కోసం ఎప్పుడూ ఆడలేదు. ప్రతి క్రికెటర్ కల దేశానికి ప్రాతినిథ్యం వహించడమే. కానీ కెప్టెన్సీ అనేది ఒక అదనపు గౌరవం. అయితే ఆ సంతోషం నాకు కొద్ది నిమిషాలు మాత్రమే నిలిచింది. ఆ తర్వాత జట్టును ఎలా మెరుగుపర్చగలననే ఆలోచించాను. ఆ సమయాన్ని నేను ఆస్వాదించాను. అయితే వాటిని నేను మనసుకు తీసుకోను. ఎందుకంటే అవి ఏ క్షణంలోనైనా మనల్ని విడిచివెళ్లిపోవచ్చు. ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడం నాకు ముఖ్యం కాదు. ఎందుకంటే అది నాకు అనవసరం. నా పనితో నేను సంతోషంగా ఉన్నానా లేదా? అన్నదే నాకు ముఖ్యం. నేను క్రికెట్ నుంచి బ్రేక్ తీసుకోవడానికి ప్రధాన కారణం నా మనసును ఉత్తేజపరుచుకొని, ఆ పాత ఉత్సాహాన్ని తిరిగి పొందడమే. కేవలం ఆటను ఆస్వాదించడానికే ప్రయత్నిస్తాను.నేను కష్టపడేది కేవలం నా కోసమే. నా సంతోషం, మనశ్శాంతి కోసమే, ఇతరుల కోసం కాదు. అంతా సవ్యంగా సాగినప్పుడు నేను విమర్శకులపై ప్రతీకారం తీర్చుకున్నానని అందరూ అనవచ్చు. కానీ అది నా ఉద్దేశం ఏ మాత్రం కాదు. నాకు నేను సంతృప్తి చెందడమే నా ఏకైక లక్ష్యం. నేను వచ్చిన నేపథ్యం. నా ప్రయాణం ఆధారంగా నేను ప్రత్యేకంగా నిలబడాల్సి వచ్చింది. నా వ్యక్తిత్వం మొదటి నుంచి పూర్తిగా భిన్నంగా ఉండేది. అందుకే నేను ఎదిగే క్రమంలో చాలా సమస్యలను ఎదుర్కొన్నాను.నాకు రంగురంగుల వస్తువులు అంటే ఇష్టం.నేను ఎప్పుడూ చురుకుగా.. హాస్య భరితంగా ఉండేవాడిని. నేను సాధారణ సాంప్రదాయ క్రికెటర్లలా కాకుండా.. కాస్త భిన్నమైన వ్యక్తిని. ఇప్పుడు అది నాకు అనుకూలంగా ఉండొచ్చు. కానీ తొలినాళ్లలో నన్ను చాలా జట్టు నుంచి తొలగించారు. పరుగులు చేయనందవల్ల కాదు.. నా అటిట్యూడ్ నచ్చకనే జట్టు నుంచి తప్పించేవారు. అప్పుడు అటిట్యూడ్ అంటే ఏంటో కూడా నాకు తెలియదు. దాని గురించి నాకేమీ అవగాహన కూడా లేదు.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు.

# కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత బాక్సర్ల విశ్వరూపం



**• ఏడుకు పెరిగిన భారత్ స్వర్ణ పతకాల సంఖ్య**

స్కాట్లాండ్‌లోని గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత బాక్సర్ల విజయ పరంపర కొనసాగుతోంది. శనివారం జరిగిన బాక్సింగ్ ఈవెంట్లలో ఇద్దరు బాక్సర్లు.. నిమిషాల వ్యవధిలో రెండు స్వర్ణ పతకాలను సొంతం చేసుకున్నారు. మొత్తంగా సుమారు గంట వ్యవధిలో భారత బాక్సర్లు మూడు పతకాలు సాధించి క్రీడాభిమానులను మురిపించారు. మహిళల విభాగంలో ప్రీతి పవార్ , జైస్మిన్‌లు పసిడి పతకాలతో మెరవగా, పురుషుల విభాగంలో జాదుమణి సింగ్ రజత పతకాన్ని ముద్దాడి భారత్ పతకాల పట్టికను మరింత ముందుకు తీసుకెళ్లారు. మహిళల విభాగంలో 22 ఏళ్ల యువ బాక్సర్ ప్రీతి పవార్ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఫైనల్ పోరులో చురుకైన కదలికలు, శక్తివంతమైన పంచ్‌లతో ప్రత్యర్థిపై విరుచుకుపడి విజయాన్ని అందుకుంది. ఈ కామన్వెల్త్ గేమ్స్ 2026 బాక్సింగ్ విభాగంలో భారత్‌కు మొట్టమొదటి స్వర్ణ పతకాన్ని అందించిన బాక్సర్‌గా ప్రీతి పవార్ నిలిచింది. ఫైనల్‌లో కెనడాకు చెందిన స్కార్లెట్ సవన్నా డెల్గాడోను ప్రీతి 5-0 తేడాతో మట్టికరిపించింది. దీంతో ప్రీతి పవార్ ఫైనల్ మ్యాచ్‌ను వన్ సైడ్ చేసేసింది.ప్రీతి ఇచ్చిన జోష్‌తో బరిలోకి దిగిన ప్రపంచ ఛాంపియన్, ఆర్మీ బాక్సర్ జైస్మిన్ లంబోరియా తన అనుభవాన్నంతా ఉపయోగించి రింగ్‌లో ప్రత్యర్థికి చుక్కలు చూపించింది. పంచ్‌ల వర్షం కురిపిస్తూ ఏకపక్షంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఫైనల్‌లో నార్తర్న్ ఐర్లాండ్‌కు చెందిన మైఖేలా వాల్ష్‌పై జైస్మిన్ ఏకంగా 5-0 తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో నిమిషాల వ్యవధిలోనే భారత్ ఖాతాలో రెండు స్వర్ణాలు చేరాయి. జైస్మిన్ సాధించిన ఈ విజయంతో కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారతదేశం సాధించిన మొత్తం స్వర్ణ పతకాల సంఖ్య 7కు చేరుకుంది. మరోవైపు పురుషుల ఫైనల్లో పోరాడిన భారత బాక్సర్ జాదుమణి సింగ్ అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో చివరి వరకు పోరాడినప్పటికీ, స్వల్ప తేడాతో విజయాన్ని చేజార్చుకొని రజత పతకంతో సరిపెట్టుకున్నాడు. మొత్తంగా గంట వ్యవధిలోనే భారత్ రెండు స్వర్ణాలు, ఒక రజతం సాధించింది.


# విండీస్ టీమ్‌లో భగ్గుమన్న విభేదాలు!



వెస్టిండీస్ హెడ్ కోచ్ డారెన్ సామీపై ఆ జట్టు ఫాస్ట్ బౌలర్ అల్జారీ జోసెఫ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. తానేం డారెన్ సామీ తొత్తును కాదని, వెస్టిండీస్ ఆటగాడినని స్పష్టం చేశాడు. వ్యక్తిగత కక్షతో తన గురించి అవాస్తవాలు మాట్లాడటం డారెన్ సామీకి తగదని హితవు పలికాడు. తన గురించి అన్నీ తెలిసి కూడా ఎందుకు అసత్యాలు మాట్లాడాడో అర్థం కావడం లేదన్నాడు.డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌లో భాగంగా సొంతగడ్డపై పాకిస్థాన్‌తో వెస్టిండీస్ రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడుతోంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్‌ను వెస్టిండీస్ గెలిచి 1-0తో ఆధిక్యంలో నిలిచింది. అయితే ఈ సిరీస్‌కు అల్జారీ జోసెఫ్ దూరమయ్యాడు. వ్యక్తిగత కారణాలతోనే అల్జారీ జోసెఫ్ ఈ సిరీస్ ఆడటం లేదని వెస్టిండీ క్రికెట్ బోర్డు ప్రకటించింది. కానీహెడ్ కోచ్ డారెన్ సామీ మాత్రం భిన్నమైన కారణాన్ని చెప్పాడు. అల్జారీ జోసెఫ్ ఉద్దేశపూర్వ కంగానే జట్టు సెలెక్షన్‌కు దూరంగా ఉన్నాడని, పాకిస్థాన్‌తో ఆడటానికి అతను నిరాకరించాడని తెలిపాడు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. పాకిస్థాన్ మీడియాతో పాటు అభిమానులు అల్జారీ జోసెఫ్‌పై విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పందించిన అల్జారీ జోసెఫ్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. 'ఈ సిరీస్‌కు ముందు నేను మా హెడ్ కోచ్‌తో మాట్లాడాను. విండీస్ బోర్డుతో కూడా చర్చించాను. ఆ సమయంలోనే బోర్డు నేను వ్యక్తిగత కారణాల వల్ల దూరమయ్యానని ప్రకటించింది. అన్ని విషయాలు తెలిసి కూడా సామీ అలా ఎందుకు చెప్పాడో నాకు అర్థం కావడం లేదు. అతని వ్యాఖ్యలు ఎక్కడికి దారితీస్తాయో నాకు తెలుసు. నా గురించి తెలిసి కూడా ఇలా మాట్లాడటం ఎందుకు? నిజానికి ఈ ఏడాది నేను ఆటకు దూరంగా ఉన్నా. కండరాల నొప్పి కారణంగా నా శరీరం సహకరించడం లేదు. టెస్ట్ ఫార్మాట్ ఆడేందుకు నేను ఏ మాత్రం సిద్ధంగా లేను. ఇవన్నీ తెలిసి కూడా సామీ నాకు వ్యతిరేకంగా మాట్లాడాడు. ఇలా సమయం, సందర్భం లేకుండా ఎలా మాట్లాడుతారు? నేను ప్రొఫెషనల్‌క్రికెట్‌ను. నా పనిని నేను చేసుకుంటా. నేను వెస్టిండీస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నా.నేనేం డారెన్ సామీ తొత్తును కాదు. కాబట్టి ఈ వ్యాఖ్యలతో నాకు ఒరిగేదేం లేదు. అయినా నేనేం జట్టు సభ్యులను స్నేహితులుగా మార్చుకునేందుకు ఆడటం లేదు. వెస్టిండీస్ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నా. ఎవర్ని పట్టించుకోకుండా నా బాధ్యతనే నేను నిర్వర్తిస్తాను.'అని అల్జారీ జోసెఫ్ పేర్కొన్నాడు. ఈ ఇద్దరి వ్యాఖ్యలు వెస్టిండీస్ క్రికెట్‌లోని విభేదాలను బయటపెట్టాయి. వెస్టిండీస్, పాకిస్థాన్ మధ్య రెండో టెస్ట్ ఆదివారం నుంచి ప్రారంభం కానుంది.

# రుమేష్ తారంగ పతిరగె సంచలనం

**• రికార్డు త్రోతో పసిడి పట్టిన అథ్లెట్ రుమేష్**




స్కాట్లాండ్‌లోని గ్లాస్గో వేదికగా జరిగిన కామన్వెల్త్ గేమ్స్ 2026 పురుషుల జావెలెన్ త్రో ఫైనల్లో శ్రీలంకకు చెందిన 23 ఏళ్ల యంగ్ అథ్లెట్ రుమేష్ తారంగ పతిరగె సంచలనం సృష్టించాడు. ఏకంగా 89.75 మీటర్ల దూరం జావెలిన్ విసిరి, ఒలింపిక్ ఛాంపియన్లు నీరజ్ చోప్రా, అర్షద్ నదీమ్‌లను ఓడించి పసిడి పతకాన్ని కైవసం చేసుకున్నాడు. చిన్నతనంలో క్రికెట్ ఫాస్ట్ బౌలర్‌గా రాణించిన రుమేష్, తండ్రి ప్రోత్సాహంతో జావెలెన్ త్రో వైపు మళ్లి ఈ స్థాయికి ఎదిగాడు. జావెలెన్ త్రోలో నీరజ్ చోప్రాకు ప్రధాన పోటీదారుగా మారాడు.కామన్వెల్త్ గేమ్స్ 2026 పురుషుల జావెలెన్ త్రో అనగానే అందరి దృష్టి ఒలింపిక్ గోల్డ్ మెడలిస్టులు భారత స్టార్ నీరజ్ చోప్రా, పాకిస్థాన్‌కు చెందిన అర్షద్ నదీమ్‌లపైనే ఉంది. అయితే గ్లాస్గో వేదికగా శనివారం తెల్లవారుజామున జరిగిన ఫైనల్లో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ శ్రీలంకకు చెందిన 23 ఏళ్ల రుమేష్ తరంగ పతిరగె సంచలన ప్రదర్శన చేశాడు. ఫైనల్లో ఏకంగా 89.75 మీటర్ల దూరం ఈటెను విసిరి పసిడి పతకాన్ని ముద్దాడాడు. దీని ద్వారా కామన్వెల్త్ గేమ్స్ అథ్లెటిక్స్ విభాగంలో శ్రీలంక తరపున స్వర్ణ పతకం సాధించిన తొలి అథ్లెట్‌గా రుమేష్ రికార్డు క్రియేట్ చేశాడు. ఈ విభాగంలో నీరజ్ చోప్రా రజతం, భారత్‌కే చెందిన యశ్వీర్ సింగ్ కాంస్యం సాధించారు. దీంతో ఆసియా అథ్లెట్లు పోడియంను క్లీన్ స్వీప్ చేశారు. వాస్తవానికి 2026 సీజన్ ప్రారంభం నుంచే రుమేష్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. పర్త్ ట్రాక్ క్లాసిక్ గెలవడంతో పాటు, మార్చిలో 89.37 మీటర్లతో జాతీయ రికార్డు నమోదు చేశాడు. ఆ తర్వాత కెన్యాలోని కిప్ కేనో క్లాసిక్ గెలిచిన అతడు, రోమ్ డైమండ్ లీగ్‌లో ఏకంగా 92.62 మీటర్ల కళ్ళు చెదిరే త్రో విసిరి ప్రపంచ దృష్టిని ఆకర్షించాడు. ఈ సీజన్‌లో 90 మీటర్ల మార్కును దాటిన ఏకైక అథ్లెట్‌గా నిలిచాడు. ఆ తర్వాత ఓస్ట్రావా గోల్డెన్ స్పైక్, దోహా డైమండ్ లీగ్‌లలో కూడా విజయం సాధించి గ్లాస్గోలో అడుగుపెట్టాడు.అయితే కెరీర్ ప్రారంభం నుంచి రుమేష్.. జావెలిన్ త్రోయర్ కాదు. రుమేష్, కాలేజీలో చదువుతున్న రోజుల్లో క్రికెట్‌లో ఫాస్ట్ బౌలర్‌గా మంచి వేగంతో బంతులు విసిరేవాడు. సుమారు 130 కి.మీ వేగంతో బ్యాటర్లకు బంతులు సంధించేవాడు. కానీ స్వతహాగా డిస్కస్ త్రోయర్ అయిన తన తండ్రి ప్రోత్సాహంతో 2017లో జావెలెన్ పట్టాడు. ఆ నిర్ణయం అతడి జీవితాన్ని మార్చివేసింది. 2022 ప్రపంచ అండర్-20 ఛాంపియన్‌షిప్‌లో 7వ స్థానంలో నిలిచిన రుమేష్, ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్‌లో మైక్, కేల్సీ బార్బర్ అనే ప్రముఖ కోచ్‌ల శిక్షణలో తనను తాను మెరుగుపరుచుకున్నాడు. నిలకడగా 88 మీటర్లకు పైగా ఈటెను విసరడాన్ని అలవాటుగా చేసుకున్నాడు. ఇక గత కొన్నేళ్లుగా ఆసియాలో జావెలిన్ త్రోయర్లు అంటే.. నీరజ్ చోప్రా, అర్షద్ నదీమ్‌ల పేరే వినిపించేది. కానీ గ్లాస్గో విజయంతో రుమేష్.. ఆ కాంబినేషన్‌ను త్రిముఖ పోరుగా మార్చేశాడు. ఈ సీజన్ బెస్ట్ త్రో (92.62 మీటర్లు), కామన్వెల్త్ గోల్డ్ మెడల్‌తో ఉన్న రుమేష్, రాబోయే ఆసియా గేమ్స్‌లో నీరజ్ చోప్రాకు అతిపెద్ద సవాల్‌గా నిలవడం ఖాయంగా కనిపిస్తోంది. ఒకప్పుడు ఫాస్ట్ బౌలర్‌గా ఉన్న కుర్రాడు, ఇప్పుడు ప్రపంచ జావెలెన్ రంగాన్ని శాసించే స్థాయికి ఎదిగాడు.

# ఫైనల్‌కు తాన్వీ శర్మ



జపాన్‌కు చెందిన 4వ ర్యాంక్ ఆటగాడు వుదాయ్ ఒకిమోటో చేతిలో ఓడాడు.

తైపీ: తైపీ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ సూపర్-300లో భారత మహిళా యువ షట్లర్ తాన్వీ శర్మ సంచలనం నమోదు చేసింది. శనివారం జరిగిన సెమీఫైనల్లో తనకంటే మెరుగైన ర్యాంక్ క్రీడాకారిణి హు-సన్-హువాంగ్‌ను ఓడించింది. ఏకపక్షంగా సాగిన గేమ్‌లో తాన్వీ 21-17, 21-11తో 5వ ర్యాంక్ క్రీడాకారిణి, తైపీకి చెందిన హువాంగ్‌పై విజయం సాధించింది. ఈ మ్యాచ్ కేవలం 33 నిమిషాల్లోనే ముగిసింది. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో తాన్వీ శర్మ 34వ ర్యాంక్ క్రీడాకారిణి. ఆదివారం జరిగే ఫైనల్లో నుయెన్(వియత్నాం)తో తలపడనుంది. మరో సెమీస్‌లో నుయేన్ 15-21, 18-21తో 3వ ర్యాంకర్, భారత్‌కు చెందిన ఉన్నతి హుడాను ఓడించింది. ఇక పురుషుల సింగిల్స్‌లో కిరణ్ జార్జి ఓటమిపాలయ్యాడు. శనివారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో కిరణ్ జార్జి 12-21, 10-21తో జపాన్‌కు చెందిన 4వ ర్యాంక్ ఆటగాడు వుదాయ్ ఒకిమోటో చేతిలో ఓడాడు.

ఆదివారం, ఆగస్టు 02, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# కొరియన్ కనకరాజు ట్రైలర్ విడుదల




వరుణ్ తేజ్ కథానాయకుడిగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు'. రితిక నాయక్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఆగస్టు 7న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం మూవీ ట్రైలర్‌ను విడుదల చేసింది. థ్రిల్, హాస్యం, హారర్ అంశాలను మేళమించి మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. సత్య కీలక పాత్ర పోషిస్తున్న ఈమూవీకి తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. కొరియన్ కనకరాజు పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్, పాటలు ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని కలిగించగా.. తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై ఉన్న హైప్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది. తాజా ట్రైలర్‌ను బట్టి చూస్తే.. ఈ సినిమా పూర్తి స్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందినట్లు తెలుస్తోంది. అనంతపురానికి చెందిన ఓ సాధారణ యువకుడు, కొరియన్ మాఫియా ప్రపంచం మధ్య జరిగే ఆసక్తికర పరిణామాలే కథకు ప్రధాన బలంగా కనిపిస్తున్నాయి. హారర్, కామెడీ, యాక్షన్ అంశాలను దర్శకుడు మేర్లపాక గాంధీ వినోదాత్మకంగా రూపొందించినట్లు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ రెండు విభిన్న షేడ్స్‌లో కనిపించనున్నట్లు ట్రైలర్ సూచిస్తోంది. ఒకవైపు అనంతపురం యువకుడిగా మాస్ బాడీ లాంగ్వేజ్‌తో అలరిస్తూనే, మరోవైపు కొరియన్ మాఫియా డాన్ పాత్రలో స్టైలిష్ లుక్, స్వాగ్‌తో ఆకట్టుకున్నారు. రెండు పాత్రలకు భిన్నమైన హావభావాలు, బాడీ లాంగ్వేజ్, మేకోవర్‌తో వరుణ్ తేజ్ చూపించిన వైవిధ్యం అభిమానులను ఆకట్టుకుంటోంది. ట్రైలర్‌లో నటుడు సత్య చెప్పిన పంచ్ డైలాగులు నవ్వులు పూయిస్తున్నాయి. ఆయన కామెడీ టైమింగ్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ట్రైలర్‌ను చూసిన ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. హీరోయిన్ రిథికా నాయక్ తన గ్లామర్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు మంచి ఆదరణ పొందగా, ట్రైలర్‌లో ఎస్. థమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరింత ఉత్సాహాన్ని కలిగిస్తోంది. ముఖ్యంగా యాక్షన్, హారర్ సన్నివేశాల్లో థమన్ సంగీతం సినిమాకు అదనపు బలంగా కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ట్రైలర్‌లో కనిపించిన విజువల్స్, సెట్స్, సాంకేతిక నాణ్యత సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు తెలియజేస్తున్నాయి. ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న 'కొరియన్ కనకరాజు' ఇప్పటికే మంచి పాజిటివ్ బజ్‌ను సొంతం చేసుకుంది. ట్రైలర్ విడుదల తర్వాత సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు మరింత పెరిగాయి. హారర్, కామెడీ, యాక్షన్, ఎమోషన్‌లతో కూడిన పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

# జూలో రెండు జంతువులను దత్తత తీసుకున్న అన్నా కొణిదెల



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా కొణిదెల (అన్నా లెజినోవా) మరోసారి తన సేవా దృక్పథంతో ప్రశంసలు అందుకుంటున్నారు. గత కొంతకాలంగా సోషల్ మీడియాలో చురుకుగా ఉంటున్న ఆమె.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల తనకున్న గౌరవాన్ని తరచూ పంచుకుంటూ అభిమానులకు మరింత చేరువవుతున్నారు. రష్యాలో జన్మించినప్పటికీ భారతీయ ఆచారాలను పాటిస్తూ పూజలు, పండుగలు, కుటుంబ వేడుకల్లో సంప్రదాయ దుస్తులతో కనిపించే అన్నా కొణిదెలకు ఇప్పటికే సోషల్ మీడియాలో మంచి ఆదరణ ఉంది. ఇప్పుడు ఆమె తీసుకున్న మరో నిర్ణయం అందరి ప్రశంసలను అందుకుంటోంది. తాజాగా అన్నా కొణిదెల హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్క్‌లోని రెండు జంతువులను దత్తత తీసుకున్నారు. అందులో ఒకటి ఆసియా ఏనుగు, మరొకటి రాయల్ బెంగాల్ టైగర్. ఈ జంతువుల ఆహారం, వైద్య సంరక్షణతో పాటు ఇతర నిర్వహణ ఖర్చులను ఇకపై ఆమె భరిస్తారని సమాచారం. జూ పార్క్‌లో ఆయా జంతువుల వద్ద అన్నా కొణిదెల దత్తత తీసుకున్నట్లు ప్రత్యేక బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఇంతకుముందు పవన్ కళ్యాణ్ కూడా విశాఖపట్నం జూలో జిరాఫీలను దత్తత తీసుకుని జంతు సంరక్షణకు తన వంతు సహకారం అందించారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో అన్నా కొణిదెల కూడా ముందుకు రావడం అభిమానులను ఆకట్టుకుంటోంది.

# పెళ్ళి చుట్టూ సాగే కథతో క్రేజీ కళ్యాణం

అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, అఖిల్ రాజ్, నరేష్ వీకే కీలక పాత్రల్లో నటిస్తున్న ఎంటర్‌టైనర్ 'క్రేజీ కళ్యాణం'. బద్రప్ప గాజుల దర్శకుడు. బూసమ్ జగన్ మోహన్‌రెడ్డి నిర్మిస్తున్నారు. శనివారం ఈ చిత్ర టీజర్ విడుదలైంది. పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో పూర్తి వినోదాత్మక చిత్రంగా దీన్ని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. సురేశ్ బొబ్బిలి ఈ సినిమాకు సంగీతం అందించారు.




# లవ్, బ్రేకప్ వార్తలపై అనుపమ పరమేశ్వరన్ స్పందన




ఇప్పుడు ప్రశాంతత వైపు అడుగులు వేస్తున్నానని వెల్లడి

ప్రముఖ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తమిళ్ యంగ్ హీరో ధ్రువ్ విక్రమ్‌తో తన లవ్ లైఫ్, బ్రేకప్ వార్తలపై వస్తున్న ఊహాగానాలపై ఎట్టకేలకు స్పందించింది. నెట్టింట వైరల్ అవుతున్న రూమర్లకు స్వస్తి పలుకుతూ ఆమె చేసిన ఎమోషనల్ కామెంట్స్ ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. గత ఏడాది కాలంగా తన జీవితంలో అనేక ఒడిదుడుకులు, మానసిక సంఘర్షణలు ఎదుర్కొన్నానని అనుపమ ఆవేదన వ్యక్తం చేసింది. ఆ సమయంలో అత్యంత కష్టమైన పరిస్థితులను దాటుకుని ముందుకు రావాల్సి వచ్చిందని తెలిపింది.

"గత ఏడాది నా జీవితంలో అత్యంత సంక్లిష్టమైన, కష్టతరమైన ఘట్టం నడిచింది. ఆ కష్టాలను దాటుకుని, ఇప్పుడు మళ్లీ నా జీవితంలో సంతోషం, ప్రశాంతత వైపు అడుగులు వేస్తున్నాను" అని అనుపమ పేర్కొంది. పరిస్థితులు ఎలా ఉన్నా మనల్ని మనం ప్రేమించుకోవడం, స్వీయ స్వేచ్ఛను ఎంచుకోవడం ఎంతో ముఖ్యమని చెబుతూ... అభిమానులు, శ్రేయోభిలాషులు అందించిన మద్దతుకు ధన్యవాదాలు తెలిపింది.

# కార్తీ 'సర్దార్ 2' టీజర్.. యాక్షన్ డోస్ నెక్స్ట్ లెవెల్!




కోలీవుడ్ హీరో కార్తీ కెరీర్‌లో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'సర్దార్' (2022) చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న 'సర్దార్ 2' టీజర్ విడుదలైంది. యాక్షన్ ప్రియులను ఉర్రూతలూగించేలా ఉన్న ఈ టీజర్‌తో పాటు, సినిమా విడుదల తేదీని కూడా మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో సెప్టెంబర్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలిపారు.

టీజర్‌ను బట్టి చూస్తే, ఈసారి అంతర్జాతీయ కుట్రలను ఛేదించే సీక్రెట్ ఏజెంట్‌గా కార్తీ మరింత పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. మొదటి భాగంలో లాగే ఇందులో కూడా తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. హాలీవుడ్ చిత్రాలను తలపించేలా హై-స్పీడ్ ఛేజ్ సీక్వెన్సులు, భారీ యాక్షన్ బ్లాక్స్‌తో టీజర్‌ను తీర్చిదిద్దారు. దీంతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. 'సర్దార్' మొదటి భాగానికి దర్శకత్వం వహించిన పీఎస్ మిత్రన్ ఈ సీక్వెల్‌ను కూడా తెరకెక్కిస్తున్నారు. కార్తీ సరసన మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, విలక్షణ నటుడు ఎస్‌జే సూర్య ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. ఆషికా రంగనాథ్, రాశీ ఖన్నా, రాజీషా విజయన్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మొదటి భాగానికి అద్భుతమైన నేపథ్య సంగీతం అందించిన శామ్ సీఎస్ ఈ చిత్రానికి కూడా సంగీతం అందిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్. లక్ష్మణ్ కుమార్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో, ఉన్నత సాంకేతిక విలువలతో నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాను తెలుగు, తమిళం, హిందీతో పాటు పలు భారతీయ భాషల్లో ఏకకాలంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. టీజర్ విడుదల తర్వాత 'సర్దార్' మొదటి భాగాన్ని మించి ఈ సీక్వెల్ బాక్సాఫీస్ వద్ద విజయం సాధిస్తుందని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్టీఆర్ 'డ్రాగన్' సినిమా శ్రీలంక షెడ్యూల్ రద్దు!



యాక్షన్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ – మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న 'డ్రాగన్' చిత్రం షూటింగ్ కు బ్రేక్ పడింది. ఇటీవల హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తుండగా ఎన్టీఆర్ భుజానికి తీవ్ర గాయమవడంతో సినీ వర్గాల్లో, అభిమానుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. అయితే, వైద్యుల సూచన మేరకు తారక్ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారని, కంగారు పడాల్సిన పనిలేదని ఆయన టీమ్ భరోసా ఇచ్చింది. వైద్యులు ఎన్టీఆర్‌ను సుమారు 6 నుంచి 8 వారాల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోమని స్పష్టం చేయడంతో, 'డ్రాగన్' చిత్రీకరణను మేకర్స్ తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలుస్తోంది. ఈ గాయం కారణంగా చిత్ర యూనిట్ ప్లాన్ చేసిన భారీ శ్రీలంక షెడ్యూల్‌ను పూర్తిగా రద్దు చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఎన్టీఆర్ కోలుకుని మళ్లీ పూర్తి ఫిట్‌నెస్ సాధించిన తర్వాతే.. అంటే సెప్టెంబర్ చివరి వారంలో లేదా అక్టోబర్ ప్రారంభంలో ఈ కొత్త షెడ్యూల్‌ను తిరిగి పట్టాలెక్కించే అవకాశాలున్నాయి. ప్లానింగ్ ప్రకారం ఈ చిత్రాన్ని 2027 జూన్ 11 ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురావడమే లక్ష్యంగా నిర్మాతలు పనిచేస్తున్నారు. షూటింగ్‌కు తాత్కాలిక బ్రేక్ పడినా పోస్ట్ ప్రొడక్షన్, డెడ్‌లైన్లలో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు.

ప్రమాద ఘటన తర్వాత సామాజిక మాధ్యమాల్లో #GetWellSoonNTR హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. తమ అభిమాన నటుడు త్వరగా కోలుకుని, మరింత శక్తివంతంగా కెమెరా ముందుకు రావాలని అభిమానులు, సినీ ప్రముఖులు ఆకాంక్షిస్తున్నారు

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com